# ఉపాధ్యాయుల శ్రేయస్సే లక్ష్యం

- సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఏపీ విద్యావ్యవస్థను నెం.1గా తీర్చిదిద్దేందుకు శ్రమిస్తాం
- బదిలీలు, పదోన్నతులపై నిర్ణయాలతో ఉపాధ్యాయుల్లో ఆనందం
- విద్యార్థుల విజయమే నా గిఫ్ట్ : మంత్రి లోకేష్



**ఉండవల్లి, అక్టోబర్ 8(ఎల్లో సింగం):**

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చర్చించుకుని మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో ఎమ్మెల్సీలు ఆలపాటి రాజేంద్రప్రసాద్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు అంతర్ జిల్లా బదిలీల ఉపాధ్యాయులు, భాషా పండితులతో మంత్రి సమావేశమయ్యారు. టీచర్ల అంతర్ జిల్లా బదిలీలను (మ్యూచువల్, స్పౌజ్) విజయవంతంగా నిర్వహించడంతో పాటు ఏళ్లుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న భాషా పండితుల సమస్యను పరిష్కరించడం పట్ల మంత్రి నారా లోకేష్ ను ప్రత్యేకంగా కలిసి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. విద్యాశాఖలో మొదటి ఏడాది సంస్కరణలు పూర్తిచేశాం. వచ్చే నాలుగేళ్ల పాటు ఫలితాలపైనే దృష్టిసారిస్తాం. గత ప్రభుత్వం మాదిరిగా విద్యార్థులను డ్రాప్ బాక్స్ లో పెట్టి దొంగలెక్కలు చూపబోం. పారదర్శకంగా వ్యవహరిస్తాం. విద్యాశాఖను ఛాలెంజింగ్‌గా తీసుకున్నాం. ఏపీలో విద్యావ్యవస్థను నెం.గా తీర్చిదిద్దాలనేదే లక్ష్యం. ఇందుకు ఉపాధ్యాయుల సహకారం కావాలి. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచించాలి. అభ్యసన ఫలితాల్లో విద్యార్థులు వెనుకబడి ఉన్నారు. దీనిని అధిగమించేందుకు కృషిచేస్తున్నాం. 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేశాం. ఉపాధ్యాయుల బదిలీలను పారదర్శకంగా నిర్వహించాం. విద్యావ్యవస్థలో మార్పునకు మీ అందరి సహకారం కావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు బాగా చదువు చెబితే అదే పెద్ద గిఫ్ట్

టీచర్ల అంతర్ జిల్లా బదిలీలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు భాషా పండితులకు పదోన్నతులు కల్పించిన మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపేలా రాష్ట్రవ్యాప్తంగా 'థాంక్యూ లోకేష్' కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఉపాధ్యాయులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అందుకు మంత్రి స్పందిస్తూ.. అలాంటి కార్యక్రమాలేవీ వద్దని, విద్యార్థులకు చదువు బాగా చెబితే అదే పెద్ద గిఫ్ట్ అని వారితో చెప్పారు.

## బి.లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యాయురాలు

నేను ఏలూరు జిల్లాలో ఎస్జీటీగా పనిచేస్తున్నాను. అయితే నా భర్త కడపలో పనిచేస్తున్నారు. ఎవరికి ఆరోగ్యం బాగాలేకపోయిన వందల కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ.. గత ఐదేళ్లుగా మేం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. బదిలీ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా సక్సెస్ కాలేకపోయాం. ఇక బదిలీ కాదు అనే స్థిర నిర్ణయానికి వచ్చాం. ఈ సమయంలో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కలిసి మా సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లాం. ధైర్యంగా ఉండాలని, విద్యాశాఖ మంత్రి కచ్చితంగా అంతర్ జిల్లా బదిలీలు చేస్తారని చెప్పారు. అనుకున్నట్లుగానే అంతర్ జిల్లాల బదిలీలకు సంబంధించి నోటిఫికేషన్ ఇచ్చారు. అంతర్ జిల్లాల బదిలీలు అంటే చాలా ప్రాసెస్ ఉంటుంది. ఎన్నో ఏళ్లు పడుతుంది. ఎప్పటికో అవుతుందిలే అని భావించాం. నిర్ధిష్ట సమయంలోనే నోటిఫికేషన్ రావడం, జీవో రావడం జరిగిపోయింది. మేం స్కూల్‌లో కూడా జాయిన్ అయ్యాం. ఇవాళ చాలా సంతోషంగా ఉంది. మీకు కృతజ్ఞతలు చెప్పుకోవడానికి వచ్చాం. ఈ ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటాం.

## ఏ.కొండయ్య, భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు

భాషా పండితులకు పదోన్నతలు కల్పించి.. విజయదశమి రోజున మా జీవితాల్లో వెలుగులు నింపారు. మీకు కృతజ్ఞతలు. దశాబ్దాల కలను సాకారం చేశారు.

ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసరాజు, జనరల్ సెక్రటరీ బి.హైమారావు, ఫైనాన్షియల్ సెక్రటరీ జే.శ్రీనివాస్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ అధ్యక్షులు సంపత్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.







## ప్రపంచ అంతరిక్ష వారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:**

బొబ్బిలి పట్టణంలోని,రాజా ఆర్. ఎస్. ఆర్. కే. రంగారావు కళాశాలలో బుధవారం నిర్వహించిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవం –2025 కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే బేబినాయన పాల్గొన్నారు. సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ, బొబ్బిలి ప్రాంతపు చారిత్రక మరియు ప్రాధాన్యత గురించి ప్రస్తావిస్తూ, అంతరిక్ష శాస్త్రం మరియు సాంకేతికత యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు.భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో విజయాలను మరియు ఆపరేషన్ సింధూర్‌లో ఇస్రో చేసిన సేవలను ప్రశంసించారు.




ఈ కార్యక్రమంలో ప్రపంచ అంతరిక్ష వారం నిర్వాహక కమిటీ చైర్మన్ టి.కృష్ణ , ఎస్.డి.ఎస్.సీ – షార్ కంట్రోలర్ , డిప్యూటీ డైరెక్టర్ శ్రీ జి.రమేష్, డబ్ల్యు.ఎస్.డబ్ల్యు – 2025 సభ్య కార్యదర్శి ప్రదీప్ నాయక్ , కళాశాల జాయింట్ సెక్రటరీ రావు బదరీ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వీరేంద్ర కుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బొబ్బిలిలో నూతన ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:**

బొబ్బిలి పట్టణంలో ప్రముఖ వైద్యులు డా. రామ్ నరేష్ ఆధ్వర్యంలో నిర్మించిన ఆధునిక ఆసుపత్రిని బుధవారం ఎమ్మెల్యే బేబినాయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "బొబ్బిలి పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు డా. రామ్ నరేష్ తీసుకున్న ప్రయత్నం అభినందనీయమైనది" అని ప్రశంసించారు. ప్రభుత్వ సహాయ అవసరాలకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడా చైర్మన్ తెంటు లక్ష్మీనాయుడు, పలువురు ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

## రికవరీ ఏజెంట్ల ఆగడాలు

- మనోవేదనతో ఆత్మహత్యాయత్నం




అప్పుల వసూలు పేరుతో బ్యాంకులు, నాన్–బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు (NBFC)లు నియమిస్తున్న రికవరీ ఏజెంట్లు అప్పుదారులపై అసహనంగా, అనైతికంగా ప్రవర్తిస్తున్న ఘటనలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. చట్టబద్ధమైన రీతిలో వసూలు చేయాల్సినపుడు, శారీరకంగా, మానసికంగా వేధింపులకు దిగడం గమనార్హం.

తాజాగా నగరంలోని ఓ వ్యక్తి కోటక్ మహీంద్రా బ్యాంక్ రికవరీ ఏజెంట్ మృదుల నుంచి తీవ్రమైన మానసిక హింసకు గురయ్యాడు. బాధితుడి ప్రకారం, ఆఫీసులోని సహచరుల సమక్షంలో ఈ రికవరీ ఏజెంట్ దుర్భాషలాడుతూ, ఐడీ కార్డు చూపించకుండా బెదిరింపులకు పాల్పడ్డారు. "ఏం చేస్తే చేసుకోండి, మేమే కేసు వేస్తాం" అంటూ మరింతగా వేధించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఈ పరిణామాలతో తీవ్రంగా కలత చెంది, ఆ వ్యక్తి మనస్థాపానికి లోనై ఆత్మహత్యాయత్నం చేసినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఇది మానవత్వాన్ని, చట్టాన్ని ఉల్లంఘించే ఘోర ఉదాహరణగా నిలుస్తోంది.

పదే పదే వెలుగు చూస్తున్న ఇలాంటి ఘటనలపై అధికార యంత్రాంగం వెంటనే స్పందించి, బాధితులకు న్యాయం కల్పించాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రికవరీ ప్రక్రియలో బ్యాంకులు నియమించే ఏజెంట్ల ప్రవర్తనపై కఠిన నియంత్రణలు అవసరమని, మానవ హక్కుల పరిరక్షణకు ఇది అత్యవసరమని వారు సూచిస్తున్నారు.

# జీఎస్టీ 2.0తో ప్రజలు ఫుల్ హ్యాపీ

**-రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత**
**-జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్యతరగతికి ఎంతో మేలు**
**-రాష్ట్ర ఖజానాపై రూ.8 కోట్ల భారం**
**-అయినా, సంస్కరణల స్వాగతించిన సీఎం చంద్రబాబు**
**-పెనుకొండ పట్టణంలో విస్తృతంగా అభివృద్ధి పనులు : మంత్రి సవిత**
**-పెనుకొండలో జీఎస్టీ సంస్కరణలపై అవగాహన కార్యక్రమం**
**-పాల్గొన్న మంత్రి సవిత**

పెనుకొండ/శ్రీసత్యసాయి :ఎల్లో సింగం

పెనుకొండ/శ్రీసత్యసాయి : జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు కలుగుతోందని, ధరల తగ్గులపై ప్రజలు ఫుల్ హ్యాపీగా ఉన్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. జీఎస్టీ సంస్కరణలతో రాష్ట్ర ఖజానాపై రూ.8 వేల కోట్ల మేర భారం పడినా పేదలకు మేలు కలుగుతోందన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు సంస్కరణలను స్వాగతించారన్నారు. పెనుకొండ పట్టణాభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు వెల్లడించారు. పట్టణంలోని వజ్రాలపేట నుంచి నారాయణమ్మ కాలనీ వరకూ జీఎస్టీ 2.0 సంస్కరణలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దుకాణాలను సందర్శించారు. నిత్యావసర, ఇతర వస్తువుల ధరల తగ్గుదలపై వినియోగదారులతోనూ ముచ్చటించారు. జీఎస్టీ తగ్గుదలపై మంత్రి సవిత అవగాహన కల్పించారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో మేలు కలుగుతోందన్నారు. ముఖ్యంగా నిత్యావసరాలు, ఇన్స్యూరెన్స్, మెడికల్, దుస్తులు వంటి ప్రధాన వస్తువులపై జీఎస్టీ తగ్గడం వల్ల ఆర్థికంగా ఎంతో లబ్ధి కలుగుతోందన్నారు. రూ.5 వేల విలువ చేసే నిత్యావసరాలపై రూ.1200ల వరకూ ధరలు తగ్గాయన్నారు. రూ.100ల విలువ చేసే టూత్ పేస్ట్ పై రూ.9లు తగ్గిందన్నారు. ధరల తగ్గుదలపై పేదలు, మధ్య తరగతి ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోందన్నారు.

**రాష్ట్రంపై రూ.8 వేల కోట్ల భారం**

జీఎస్టీ 2.0 సంస్కరణలతో రాష్ట్ర ఖజానాపై రూ.8 వేల కోట్లు భారం పడుతోందని మంత్రి సవిత తెలిపారు. పేదలకు మేలు కలుగుతోందన్న ఉద్దేశంతో దేశంలో అందరి కంటే ముందు సీఎం చంద్రబాబు జీఎస్టీ సంస్కరణలను స్వాగతించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి విస్తృత ప్రచారం చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు.

**రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు**

సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి




జోడు గుర్రాల్లా పరుగులు తీస్తున్నాయని మంత్రి సవిత తెలిపారు. ఒక వైపు రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తూనే, రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్ల ఏర్పాటు, దీపం -2, తల్లికి వందనం, స్త్రీ శక్తి పథకం, నూతన రేషన్ కార్డులు, స్మార్టు రేషన్ కార్డుల అందజేత సహా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఉచిత ఇసుక అందజేయడంతో భవన నిర్మానం ఊపందుకుందన్నారు. గతంలో ట్రాక్టర్ ఇసుక రూ.5 వేలు ఉండేదని, ప్రస్తుతం రూ.1500లకే లభ్యమవుతోందని అన్నారు. జాతీయ ఉపాధి పథకం కింద గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కక్ష సాధింపులకు తావులేకుండా ప్రజాపాలన సాగుతోందని మంత్రి సవిత తెలిపారు.

**అభివృద్ధి దిశగా పెనుకొండ**

పెనుకొండ పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టామని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ %-% కోనాపురం రహదారిని రూ.80 లక్షలత్ నిర్మిస్తున్నామన్నారు. ఈ రహదారి నిర్మాణం వల్ల ట్రాఫిక్ నుంచి ప్రజలకు ఉపశమనం కలుగుతుందన్నారు. నారాయణమ్మ కాలనీలో రూ.20 లక్షలతో సీసీ కాలువలు నిర్మిస్తున్నామన్నారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఇటీవలే భూమి పూజ చేశామని, త్వరలోనే పనులు పూర్తి చేస్తామని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాలను పర్యాటకులు ఆకర్షించడమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

జిల్లాలోని ప్రతీ పర్యాటక ప్రాంతాన్ని ప్రొమోట్ చేస్తూ పర్యాటకులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం కావాలని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాలకు సంబంధించిన వీడియోలను తయారుచేసి సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల వివరాలతో పాటు అక్కడ ఉండే వసతులపై జిల్లా పర్యాటక వెబ్ సైట్ నందు నమోదు చేయాలని, ఆన్ లైన్ ద్వారా పర్యాటక ప్రాంతాల్లోని గదులను బుకింగ్ చేసుకునే సదుపాయాన్ని కల్పించాలని కలక్టర్ ఎన్ ప్రభాకర రెడ్డి సూచించారు. పర్యాటక సీజన్ ప్రారంభం కానున్నందున ఈలోగా ఈ పనులన్నీ సిద్ధం కావాలని అన్నారు. ఇందుకోసం చేపట్టబోయే చర్యలు, ప్రారంభ తేదీలతో నివేదికను సిద్ధం చేసి తమకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సమన్వయ అధికారులతో కలెక్టర్ ఎన్ ప్రభాకర రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తాటిపూడి,తాడికొండ, తోణాం, దళాయివలస, మెట్టుగూడ, ఆడాలి వంటి తదితర పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేస్తూ, పర్యాటకులు వచ్చేలా చేయడమే ప్రధాన ఉద్దేశ్యం కావాలని పేర్కొన్నారు. అయితే ఆయా ప్రాంతాలకు విచ్చేసే పర్యాటకులకు ఎటువంటి ఆసౌకర్యం లేకుండా రహదారికి ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేయించడం, ఫుడ్ ఇతర స్టాల్స్ ఏర్పాటు చేయడం, మౌలిక వసతుల కల్పనతో పాటు హోమ్ స్టేలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ప్రభాకర రెడ్డి సూచించారు. ప్రతీ పర్యాటక ప్రదేశం లోపల, వెలుపల స్టాల్స్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. పర్యాటక ప్రాంతాల సమీపంలోని అందుబాటులో ఉన్న గృహాలను తీసుకొని హోమ్ స్టేలుగా మారుస్తూ, హోమ్ స్టేలకు అవసరమైన మంచాలు, స్నానపు గదులు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ ప్రభాకర రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం అధీనంలో ఉన్న షాపు లను గుర్తించి వాటిని స్వయం సహాయక సంఘ సభ్యులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. షాపులకు కనీస అద్దెను నిర్ణయిస్తూ, బహిరంగ వేలం ద్వారా ధరను ఖరారు చేయాలని తెలిపారు. అధిక సంఖ్యలో ఎస్.హెచ్.జి మహిళలు పాల్గొనేలా ప్రచారం చేయాలని, దివ్యాంగులకు, వృద్ధులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. జలాశయాల్లో బోటింగ్ ఏర్పాట్లుచేయాలని ఇందుకు అవసరమైన అనుమతులు మంజూరుచేస్తామని కలెక్టర్ చెప్పారు. జలపాతాల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ పర్యాటక కేంద్రం వద్ద పర్యాటకులకు తెలిసేలా ప్రధాన ద్వారంతో కూడిన బోర్డులను ఏర్పాటుచేయాలని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్, ఇంచార్జి ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సీతంపేట ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఏపీఓ ఏ.మురళీధర్,



డిఆర్డిఏ ప్రాజెక్ట్ అధికారి ఎం.సుధారాణి, ఐటీడిఏ ఇంజినీరింగ్ అధికారులు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత రక్త పరీక్షా శిబిరం ప్రారంభం

కుప్పం ఎల్లో సింగం

రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో భవ్య హెల్త్ సర్వీసెస్ వారు యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ ద్వారా 47 రకాల ఉచిత రక్తపరీక్షల శిబిరాన్ని కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభించారు.

ఈ కార్యక్రమం ద్వారా సుమారు 90 వేల మందికి 47 రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నారు. ప్రతి గ్రామానికి హెల్త్ మొబైల్ వ్యాన్ చేరుకొని ప్రజలందరికీఈసేవలు అందించనున్నారు. గ్రామీణ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో "సంజీవిని" కార్యక్రమం



ద్వారా ఇప్పటికే కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రజలందరూ ఈ ఉచిత ఆరోగ్య పరీక్షా శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగాఉండాలని కోరుకుంటు న్నాము. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల




శ్రీకాంత్ గారు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ %డ% కుప్పం నియోజకవర్గ ఇన్ఛార్జ్ పి.ఎస్. మునిరత్నం గారు , PMK UDA చైర్మన్ డా. సురేష్ బాబులిలి, తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా రవాణాలో ఆర్టీసీ బస్సుల తర్వాత ఆటోలే కీలకం

- బుచ్చిరెడ్డి పాలెం పట్టణంలో ఆటో డ్రైవర్ల సేవలో విజయోత్సవ ర్యాలీ గ్రాండ్ సక్సెస్.
- ఆటోలో ప్రయాణించిన వేమిరెడ్డి దంపతులు.
- కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక రాష్టంలో రహదారులపై గుంతలు పూడ్చడానికి 1400 కోట్లు వెచ్చించాం.
- అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుకే సాధ్యం.
- గత ప్రభుత్వ హయాంలో 20 వేలున్న గ్రీన్ ట్యాక్స్ ను కూటమి ప్రభుత్వం 3 వేలకు తగ్గించింది.
- ఆటో డ్రైవర్ల కోసం గత ప్రభుత్వం 260 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే... సీఎం చంద్రబాబు గారు.. 435 కోట్లు వెచ్చించారు.
- కోవూరు నియోజకవర్గంలో 2,795 మంది ఆటో సోదరులకు 4 కోట్ల19 లక్షల 25 వేల ఆర్ధికసహాయం అందించాం.
- బుచ్చిరెడ్డి పాళెం ఆటో డ్రైవర్ల సేవలో విజయోత్సవ ర్యాలీలో వేమిరెడ్డి దంపతులు.
-ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలిపిన ఆటో డ్రైవర్లు






కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రాష్టంలో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారన్నారు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు. ఆటో డ్రైవర్ల సేవలో విజయోత్సవ ర్యాలీలో పాల్గొనేందుకు బుచ్చిరెడ్డి పాళెం పట్టణం టోల్ ప్లాజా వద్దకు చేరుకున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్లకు ఆటో డ్రైవర్లు మరియు తెలుగుదేశం నాయకులు ఘనస్వాగతం పలికారు. శాలువాలు, పుష్ప గుచ్చాలతో సన్మానించి తమ అభిమానం చాటుకున్నారు. అనంతరం ప్రసన్న అనే మహిళా ఆటో డ్రైవర్ ఆటోలో కూర్చొని ఆటో డ్రైవర్ల సేవలో విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. అటు టోల్ ప్లాజా నుంచి ఇటు నారాయణాద్రి లే అవుట్ వరకు బుచ్చి పట్టణం మీదుగా దాదాపు 500 లకు పైగా ఆటోలతో ఆటో సోదరులు నిర్వహించిన భారీ ర్యాలీలో సంక్షేమ సారధి చంద్రబాబు జిందాబాద్, వేమిరెడ్డి దంపతుల నాయకత్వం వర్ధిల్లాలి అన్న నినాదాలతో బుచ్చిరెడ్డి పాళెం పట్టణ ప్రతిధ్వనించాయి. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజా రవాణా రంగంలో లో %=ఴ%కి ఎంత ప్రాధాన్యత వుందో ఆటో వ్యవస్థ కూడా అంతే ముఖ్యమైందన్నారు. రవాణా కోసం ప్రజలు RTC బస్సుల తర్వాత ఎక్కువగా ఎక్కేది ఆటోలేనన్నారు. రాష్టం ఆర్ధిక ఇబ్బందులలో వున్నా ఆటో సోదరులను ఆదుకోవాలన్న ఏకైక లక్ష్యంతో “ఆటో డ్రైవర్ల సేవలో” పథకాన్ని అమలు చేసి సిఎం చంద్రబాబు నాయుడు గారు కార్మికుల పక్షపాతి అని నిరూపించుకున్నారన్నారు.గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 10 వేలు యిస్తే కూటమి ప్రభుత్వం ప్రతి ఆటో డ్రైవర్లకు దసరా కానుకగా ఆటో సోదరుల అకౌంట్లలో 15 వేలు జమ చేసి ఆదుకున్నారనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల మంది ఆటో సోదరుల ఖాతాల్లో రూ.435 కోట్లు అందజేస్తే ఒక్క నెల్లూరు జిల్లాలోనే 17వేల 409 వేల మందికి 26.11 కోట్లు జమ చేశారన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆటో డ్రైవర్లకు ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆటో డ్రైవర్లకు ఆర్థిక చేయూత ఇవ్వాలనే సంకల్పంతో కోవూరు నియోజకవర్గంలో 2 వేల,795 మంది ఆటో సోదరులకు 4 కోట్ల 19 లక్షల 25 వేల ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఆమె ఆటో సోదరుల పక్షాన ధన్యవాదాలు తెలియచేసారు. 15 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల సందర్భంగా చేసిన హామీలను దశల వారీగా అమలు చేస్తున్నామని పెన్షన్ల పెంపు, దీపం 2 పథకం ద్వారా ఏడాదికి మూడు సిలెండర్లు, అన్నదాత సుఖీభవ, మత్స్యకారసేవలో తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం పేదలను ఆదుకుంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లు రోడ్డెక్కాలంటేనే భయపడే పడే పరిస్థితి వుండేదన్నారు. గతంలో 20 వేలున్న గ్రీన్ ట్యాక్స్ ను కూటమి ప్రభుత్వం 3 వేలకు తగ్గించిందన్నారు. ఆటో డ్రైవర్ల కోసం గత ప్రభుత్వం 260 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే... సీఎం చంద్రబాబు గారు.. 435 కోట్లు అందించారన్నారు. యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా అధికారం చేపట్టగానే తొలి సంతకం ద్వారా మెగా డిఎస్సికి శ్రీకారం చుట్టి రాష్ట వ్యాప్తంగా 15,941 మంది ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టిందన్నారు. కోవూరు నియోజకవర్గంలో 67 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందారన్నారు. ఆర్థికంగా సవాళ్లున్నా.. ఊహించని స్థాయిలో సంక్షేమం, అభివృద్ధి అందిస్తూ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తూ రాష్టాన్ని అన్ని రంగాల్లో టాప్‌లో నిలిపేలా కష్టపడుతున్న సీఎం చంద్రబాబు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారికి, మంత్రి నారా లోకేష్ కు అండగా నిలిచి స్వర్ణాంధ్ర సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, బుచ్చి, వవ్వేరు కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ దొడ్ల విజయలక్ష్మి, బుచ్చి అగ్రికల్చర్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మెన్ ఏటూరి శివరామ కృష్ణారెడ్డి, బుచ్చి వైస్ చైర్మన్లు శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, బుచ్చి రూరల్ మరియు అర్బన్ టిడిపి అధ్యక్షులు బెజవాడ జగదీష్ , గుత్తా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు టంగుటూరు మల్లారెడ్డి, కోవూరు, విడవలూరు, కొడవలూరు, ఇందుకూరుపేట టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, శ్రీహరి రెడ్డి, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోదూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బత్తల హరికృష్ణ, ఎంవి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాగిమానుపెంట రోడ్డు పనులకు భూమి చేసిన చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే మురళీమోహన్





.బంగారుపాలెం ఎల్లో సింగం ప్రతినిధి:

బంగారుపాళ్యం మండలం, రాగిమానుపెంట రోడ్డు పనులకు పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ భూమి పూజ చేశారు. బుధవారం ఉదయం బంగారుపాళ్యం నుండి రాగిమానుపెంట గ్రామం వరకూ సుమారు 8 కిలోమీటర్ల వరకూ రోడ్డు పునరుద్ధరణ పనులకు చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మరియు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ భూమి పూజ చేసి దాదాపు రూ.2 కోట్ల వ్యయంతో రోడ్డు పునరుద్ధరణ పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మురళీమోహన్ ని కలిసిన రాగిమానుపెంట గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ బంగారుపాళ్యం నుండి రాగిమానుపెంట రోడ్డు మార్గం గుంతలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే కలెక్టర్ సుమిత్ కుమార్ గారి సహకారంతో ఈ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఇకపై ప్రజలు ఎటువంటి భయం లేకుండా సురక్షితంగా తమ గమ్య స్ధానాలకు చేరుకోగరని, ముఖ్యంగా నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే ప్రజలు నేరుగా నాకు తెలియజేయవచ్చని కోరారు. ఈ రహదారి పూర్తయితే బంగారుపాళ్యం, రాగిమానుపెంటతో పాటు పరిసర గ్రామాలకు రాకపోకలు సులభతరం కానున్నాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగాధరనెల్లూరు నియోజకవర్గం పరిశీలకులు ఎన్.పి.జయ ప్రకాష్ నాయుడు, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్ , చిత్తూరు పార్లమెంటు సర్పంచుల సంఘం అధ్యక్షులు కోక ప్రకాష్ నాయుడు, తగ్గ వారి పల్లి ఉపసర్పంచ్ లోకనాథ నాయుడు సింగల్ విండో చైర్మన్ హేమచంద్ర నాయుడు, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ , కొండేటి శివ, రామినేని బాలకృష్ణ నాయుడు, మాజీ సింగల్ విండో చైర్మన్ నాగరాజు, యువ నాయకుడు సుధాకర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ నాయుడు , లవ్ కుమార్,రమేష్,కిరమంద శ్రీనివాసులు, మొగిలి మంజు, లోకేష్ రెడ్డి, తిరుమల నాయుడు, మరియు మండల నాయకులు,కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గోన్నారు.

## యడ్లపాడు రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి..




యడ్లపాడు మండల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,గుంటూరు టౌన్ సంగడిగుంట కాలనీలో నివసించే షేక్ సైదా (73) తన చిన్న కుమారుడు షేక్ రహీం (47) మరణించాడని ఫిర్యాదు చేశాడు.అక్టోబర్ 6వ తేదీ రాత్రి 10.30 గంటల సమయంలో షేక్ రహీం తన స్నేహితుడు చెంఘీస్‌ఖాన్‌పేటకు చెందిన రాళ్లబండి శివ నాగేంద్ర బాబుతో కలిసి AP 39 UG 7847 నంబర్ గల ఆటోలో చెంఘీస్‌ఖాన్‌పేట గ్రామానికి బయలుదేరాడు. గుంటూరు నుండి చెంఘీస్‌ఖాన్‌పేట వెళ్తుండగా ఆటోను శివ నాగేంద్ర బాబు అతి వేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్ల ఆటో తిరిగిపడి ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో షేక్ రహీం తీవ్ర తలగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతదేహాన్ని చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు మరణాన్ని నిర్ధారించారు. కుటుంబ సభ్యులఫిర్యాదు మేరకు యడ్లపాడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదుచిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు మరణాన్ని నిర్ధారించారు. కుటుంబ సభ్యులఫిర్యాదు మేరకు యడ్లపాడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి,ఆటో డ్రైవర్ రాళ్లబండి శివ నాగేంద్ర బాబును అదుపులోకి తీసుకున్నారు. మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించగా, కేసు దర్యాప్తు కొనసాగుతోందని సబ్‌ఇన్‌స్పెక్టర్ టి. శివరామకృష్ణ తెలిపారు.

# ప్రతి ఇంటికి జీఎస్‌టీ 2.0 ఫలాలు అందాలి

- జీఎస్‌టీ 2.0 సంస్కరణలతో దేశాభివృద్ధికి బాటలు
- కేంద్రం మన కోసం తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణలు జీఎస్‌టీ 2.0
- ప్రజలు నిత్యం ఉపయోగించే అన్నివస్తువులపై తగ్గిన రేట్లు
- ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు సారథ్యంలో నెలరోజులు అవగాహన కార్యక్రమాలు
- సామాన్యులకు జీఎస్‌టీ 2.0తో ఎంతో ప్రయోజనం
- మీ పరిధిలో ప్రతి ఒక్కరికీ జీఎస్‌టీపై అవగాహన కల్పించండి
- 16న కర్నూలులో జీఎస్‌టీపై ప్రధాని మోడీ సభ

కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీఎస్‌టీ 2.0 సంస్కరణలు దేశాభివృద్ధికి బాటలు వేస్తాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జీఎస్‌టీ సంస్కరణలతో ప్రతి ఇంట్లో దీపావళి కాంతులు వెల్లివిరుస్తున్నాయని పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు జిల్లా సేల్స్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని పీఎస్ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన జీఎస్‌టీ 2.0 అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జీఎస్‌టీ తగ్గింపుతో ప్రజలకు, వ్యాపారులకు కలిగే మేలును ఆయన వివరించారు. ముందుగా సభా ప్రాంగణానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి.. జీఎస్‌టీ జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా 'వుయ్ సపోర్ట్ జీఎస్‌టీ' అనే బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, సీఎం చంద్రబాబు ఆదేశాలతో జీఎస్టీ పై ప్రచారం చేయడం సంతోషంగా ఉందన్నారు. దేశం ప్రపంచ శక్తిగా ఎదుగుతున్న కీలక సమయంలో కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించేలా జీఎస్‌టీ సంస్కరణలు చేపట్టిందన్నారు. ఈ విషయంలో ప్రధాని మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం జీఎస్‌టీపై దాదాపు 500 సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. 2017లో నాలుగు స్లాబులతో జీఎస్‌టీని ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం.. దాన్ని మరింత సులభతరం చేస్తూ రెండు స్లాబులతో %+ూ% 2.0 ను ప్రవేశపెట్టిందన్నారు. పేదలకు మరింత లబ్ధి చేకూరేలా తీసుకున్న నిర్ణయంతో దేశప్రజలకు దాదాపు 2 లక్షల కోట్ల మేర లబ్ధి కలుగుతుందని చెప్పారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వానికి 8,000 కోట్ల రూపాయల మేర నష్టం కలుగుతున్నా.. ప్రజా సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు జీఎస్‌టీని ప్రోత్సహిస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో వ్యవసాయం, చేతివృత్తులు, పర్యాటకం, ఆరోగ్యరంగం వంటి అన్ని కీలక రంగాలు దీనితో లాభపడుతున్నాయని వివరించారు.

జీఎస్‌టీ 2.0పై ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని ఎంపీ వేమిరెడ్డి సూచించారు. ఇది ప్రతి ఒక్కరితో ముడిపడిన కార్యక్రమమని, ఇందులో ప్రజల భాగస్వామ్యం తప్పకుండా ఉండాలన్నారు. ఎవరి పరిధిలో వారు.. వీలైనంత మందికి జీఎస్‌టీ 2.0పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకరు మరో 10 మందికి అవగాహన కల్పిస్తే.. వారు మరికొందరికి అవగాహన కల్పించేలా చూడాలన్నారు. తమకు అందుతున్న మేలును వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. గతంలో ఆరోగ్య, జీవిత బీమా మీద 18% %+ూ% ఉంటే ఇప్పుడు నుంచి పూర్తిగా తొలగించారని, ప్రతి ఒక్కరూ హెల్త్ ఇన్‌ష్యూరెన్స్ తీసుకోవాలని సూచించారు. క్యాన్సర్ మందులు, ఇతర అత్యవసర మందులపై జీఎస్‌టీ ఇప్పుడు పూర్తిగా తొలగించడంతో ప్రజలకు మరింత అందుబాటులో ఉంటున్నాయన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఈ సంస్కరణలను స్వాగతిస్తూ, రాష్ట్రం, దేశం మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జీఎస్‌టీ అంశంపై ఈ నెల 16న ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలులో పర్యటిస్తున్నట్లు వెల్లడించారు. జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. తమ ఆహ్వానం మేరకు అడిగిన వెంటనే జీఎస్‌టీ 2.0 అవగాహన కార్యక్రమానికి హాజరైన ఎంపీ వేమిరెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమానికి ఎంపీ అందించిన సహాయ సహకారాలను కొడియాడారు. జీఎస్‌టీ 2.0పై ఇప్పటికే క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు దశల వారీగా కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. జీఎస్‌టీ వల్ల ప్రజలకు ఎంతో లబ్ధి కలుగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే తమ శాఖ తరపున రేట్ల బోర్డులు ఏర్పాటు చేయిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఇందులో ప్రజలను భాగస్వాములను చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రంగాలవారీగా జీఎస్‌టీ లబ్ధిని ఆయన సభ ముందుంచారు. కార్యక్రమంలో జిల్లా సేల్స్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్, ప్రోగ్రాం కన్వీనర్ కృష్ణమోహన్, మదీన వాచ్ అధినేత ఇంతియాజ్, ఏసీసీ రాష్ట్ర అధ్యక్షులు రంగయ్యనాయుడు, నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, గుడి హరిరెడ్డి, వివిధ రంగాల ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## పి.ఎ.సి.ఎస్. లోన్ మెంబర్ దివంగత కొండ్రు శిలువమ్మ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

బాపులపాడు మండలం, రంగన్నగూడెం శ్రీ నేతాజి వ్యవసాయ పరపతి సహకార సంఘం సభ్యురాలు, లోను మెంబరు కొడూరుపాడుకు చెందిన కొండ్రు శిలువమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించటం జరిగింది. ఈరోజు ఉదయం కోడూరుపాడు గ్రామంలో శిలువమ్మ స్వగృహానికి వెళ్ళి రంగన్నగూడెం పి.ఎ.సి.ఎస్. నుంచి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, రంగన్నగూడెం పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు, రంగన్నగూడెం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, కోడూరుపాడు గ్రామ టి.డి.పి. అధ్యక్షులు కొండపల్లి వెంకటేశ్వరరావు చేతులమీదుగా ఆమె కుమారుడు కొండ్రు ప్రభాకరరావుకు అందజేయటం జరిగింది. ఈసందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ద్వారా రైతులకు మార్కెట్ రేటుకు నాణ్యమైన ఎరువులు, వ్యవసాయదారుల పిల్లలకు విద్యారుణాలు, ధాన్యం సేకరణ కేంద్రాలు నిర్వహించటమే కాకుండా మరణించిన లోన్ మెంబర్లకు మట్టి ఖర్చుల క్రింద రు.10000 లు ఆర్థిక సహాయం చేయటం ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్. డైరెక్టర్లు గండి



శ్రీనివాసరావు, సముద్రాల రామయ్య, కార్యదర్శి కసుకుర్తి వరలక్ష్మి రైతు ప్రముఖులు భీమినేని పాండురంగారావు, రెంటపల్లి పూర్ణచంద్రరావు, మండేపూడి రామకృష్ణ, అర్నేపల్లి వెంకటేశ్వరరావు, వేమూరి రాజా మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## జమ్ముల కృష్ణారావుని పరామర్శించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**వీరులపాడు ఎల్లో సింగం**
మండలం లో వి అన్నవరం గ్రామంలో బుధవారం నాడు జమ్ముల కృష్ణారావు (98) అనారోగ్య సమస్యలచే ఇంటిలో విశ్రాంతి తీసుకొనుచుండగా కూటమినేతలతో కలిసి ఆయనను వారి స్వగృహములో కలసి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## వర్షపునీటి నిల్వలు రోడ్డుపైన ఉండరాదు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ, ఎల్లో సింగం**
వర్షపునీటి నిల్వలు రోడ్డుపైన ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం సాయంత్రం మహాత్మా గాంధీ రోడ్డు పర్యటించి క్షేత్రస్థాయిలో వర్షపునీటి నిల్వలను తొలగించే చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బుధవారం సాయంత్రం అరగంటలో 30 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని, మాన్సూన్ రెస్పాన్స్ టీం అప్రమత్తంగా ఉంటూ వర్షపు నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారని, అధికారులు వాటిని పర్యవేక్షిస్తున్నారని అన్నారు.



## కాణిపాకం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యునిగా నియమించబడిన నరేష్ కి హృదయపూర్వక అభినందనలు

మీ అంకితభావం, నిజాయితీ, ప్రజా సేవా తపన, ఆధ్యాత్మికత పట్ల నిబద్ధత ఈ గౌరవనీయమైన బాధ్యతకు మిమ్మల్ని అర్హులను చేశాయి. శ్రీ వరసిద్ధి వినాయక స్వామి కృపతో మీరు మరింత జ్ఞానం, శక్తి, స్ఫూర్తి పొంది భక్తుల సేవలో విశేషంగా రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. మీ భవిష్యత్ సేవా ప్రయాణం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా.



# బలిజిపేటలో మండలం అభివృద్ధి అది కూటమి ప్రభుత్వ చొరవే

## పలగర పీఏసీఎస్ నూతన అధ్యక్ష పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- పార్వతీపురం నియోజవర్గం బలిజిపేట మండల అంటేనే తెలుగుదేశం కోట అని, ఇక్కడ పుట్టి పెరిగిన ప్రతి నాయకుడు తెలుగుదేశం పార్టీ నుంచే బయటకు వెళ్లారని, నేను ఒకటే చెబుతున్నాను. బలిజిపేట మండల ప్రజలారా మీకు మీరే సాటి.. మీకు ఎవరూ లేరు పోటీ అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. బలిజిపేట మండల కేంద్రంలో పలగర పీఏసీఎస్ నూతన అధ్యక్ష, కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున హాజరయ్యారు. ముందుగా గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు నూతన చైర్మన్ గా శంబాన రఘు( పలగర ), డైరెక్టర్లుగా శంబంగి కృష్ణవేణి ( పెద పెంకి ), పాలూరు సత్యం నాయుడు (బర్లి) పాలకవర్గంతో ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. ఈ సందర్భంగా పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఈ మండలానికి ఏం జరిగిందో ఈ ప్రాంత ప్రజలందరికీ, నాయకులకు, కార్యకర్తలకు తెలుసని, అభివృద్ధి పూర్తి స్థాయిలో కుంటు పడిందన్నారు. ఈ మండలంలో రోడ్లను పట్టించుకోకుండా గాలికి వదిలేసారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లను నిర్మించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడైతే అధికారంలోకి వచ్చిందో అప్పుడే గ్రామాలకు బీటీ రోడ్లు, గ్రామాల్లో సీసీ రోడ్లు, సీసీ కాలువలు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు పెన్షన్ మొదలుకొని తల్లికి వందనం నుంచి ప్రతి పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతుందని అన్నారు. మన కూటమి ప్రభుత్వ హయాంలో చెప్పింది ఇచ్చాం.చెప్పలేనివి కూడా ఇచ్చామని మరోసారి మీకు గుర్తు చేస్తున్నామని అన్నారు. మన రాష్ట్రానికి ఉదయించే సూర్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రక్షణ కోసంలా నిలబడే అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. బలిజిపేట మండలంలో ఉన్న పీఏసీఎస్ లను గత ఎమ్మెల్యే వాళ్ళింట్లో బ్యాంకులలా వాడుకొని పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేశారని, ప్రభుత్వ స్థలాలను, భూములను కబ్జా చేయడంలో సిద్ధహస్తులయ్యారని ఆరోపించారు. గత ప్రభుత్వములా కాకుండా మన కూటమి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ప్రతి సాగునీటి ప్రాజెక్టును బాగు చేసి పూర్తి స్థాయిలో సాగునీరు అందించి ఈస్ట్, వెస్ట్ తరహాలో పంటలు పండే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఆ విధంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. నూతనంగా బాధ్యతలు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రతి పీఏసీఎస్ చైర్మన్ కు పూర్తిస్థాయి అధికారాలు జారీ చేయడం జరుగుతుందని, రైతుల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పాలకవర్గం కృషి చేయాలని అన్నారు. శవ రాజకీయాలు చేసే వైసీపీ పార్టీని, ప్రజలను మోసం చేసే వైసీపీ పార్టీని తరిమికొట్టాలని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించి మన సత్తా ఏంటో చూపించాలని ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర పిలుపునిచ్చారు.

**అభివృద్ధిసంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే**

**పలగర పీఏసీఎస్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారంలో డీసీసీబి చైర్మన్ కిమిడి నాగార్జున**

అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందంటే అది కేవలం కూటమి ప్రభుత్వం వల్లేనని విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. బలిజిపేట మండలం పలగర పీఏసీఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అప్పట్లో ముఖ్యమంత్రి అయిన తొలిరోజే అతి తక్కువ ఉన్న పెన్షన్ ను వేయి రూపాయలు చేశారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే 4000, 6000 పెంచడం అభినందనీయమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో పరిపాలనలో కొనసాగుతుందంటే అది కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు అని అన్నారు. పీఏసీఎస్ నూతన పాలకవర్గం రైతుల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# నందిగామ నియోజకవర్గంలో పలు మండలాలకు రోడ్డు అభివృద్ధి నిధుల మంజూరు

### - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ధన్యవాదాలు



నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు మరియు భవనాల శాఖ (ఆర్ అండ్ బి) ద్వారా కంచికచర్ల మండలం మరియు వీరులపాడు మండలాలను అనుసంధానించే గండేపల్లి నుండి నందలూరు వరకు (వయా గోకరాజుపల్లి, తాటిగుమ్మి) బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 2.50 కోట్లు, అలాగే చందర్లపాడు మండలంలోని చందర్లపాడు నుండి పొక్కునూరు వరకు బీటీ రోడ్డు అభివృద్ధికి మరో రూ. 2.50 కోట్లు మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గౌరవ తంగిరాల సౌమ్య , రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , రోడ్లు భవనాల శాఖ మాత్యులు బీసీ జనార్ధన్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ నిధుల మంజూరుతో గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగవుతాయని, ప్రజలకు ప్రయాణంలో సౌలభ్యం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి పథంలో నందిగామ నియోజకవర్గం వేగంగా ముందుకు సాగుతోందని ఆమె అన్నారు.

# నందిగామ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు స్థలాల పరిశీలన



నందిగామ, ఎల్లో సింగం

మండలంలో రాఘవపురం గ్రామంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడానికి సంబంధించి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం నాడు అధికారులతో కలిసి స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తంగిరాల సౌమ్య వారి తో మున్సిపల్ చైర్పర్సన్ కృష్ణకుమారి, ఆర్డీవో, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, స్థానిక అధికారులు కూటమిన్ నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా విద్యా సంస్థలను విస్తరిస్తోంది. మా నందిగామ ప్రాంతంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు కావడం ద్వారా స్థానిక యువతకు ఉన్నత విద్యా అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. ఇది ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుంది" అని అన్నారు.స్థల పరిశీలన సమయంలో అధికారులు విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అనువైన భూములు, మౌలిక సదుపాయాలు, పర్యావరణ అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. రాఘవపురం గ్రామం చుట్టుపక్కల ఉన్న భూములు ఈ ప్రాజెక్టుకు సరిపోతాయని ప్రాథమిక అంచనా వేశారు.

## ఎమ్మెల్యే సమక్షంలో జనసేన నాయకులు గుర్రాన ప్రసాద్ జన్మదిన వేడుకలు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

జనసేన నాయకులు గుర్రాన ప్రసాద్ జన్మదిన వేడుకలను స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.ముందుగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే బోనెల కు తినిపించారు. తర్వాత ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కేక్ కట్ చేసి ప్రసాద్ కి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆకాంక్షించారు...



విజయనగరం ఎల్లో సింగం న్యూస్

శ్రీ కూర్మనాథ స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ హొదాలో పాల్గొన్న గోవా రాష్ట్ర గవర్నర్ శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు మరియు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు , విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు , శ్రీకాకుళం శాసనసభ్యులు శ్రీ గొండు శంకర్ పాల్గొన్నారు.

# పార్వతీపురం ప్రజల దాహం కేకలు వినండి

**-రెండు వారాలుగా కుళాయిలు రాలేదు**
**-బావులు, బోరు బావులు నీరు తాగుతున్న ప్రజలు**
**-ప్రజలకి రోగాలు సోకక ముందే స్పందించండి**
**-తాగునీటికి తంటాలు పడుతున్న ప్రజలు**
**-ఇచ్చినా... బురద నీరు తప్ప మంచినీరు గగనం**
**-గాడి తప్పిన పురపాలనపై దృష్టి పెట్టండి**
**-పారిశుధ్యం వీధిలైట్లు రోడ్లు సమస్యలు పరిష్కరించండి**
**-జిల్లా జాయింట్ కలెక్టర్ ను కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
పార్వతీపురం ప్రజల దాహం కేకలు వినాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కోరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఓబిసి పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, ఎస్సీ సెల్ చైర్మన్ కోలా కిరణ్ కుమార్, అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డిని కలిసి పార్వతీపురం మున్సిపల్ ప్రజల తాగునీటి సమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారుగా గత రెండు వారాలుగా మున్సిపల్ కొళాయిల్లో తాగునీరు సరఫరాలేదన్నారు. దీంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపాలిటీలో ఉన్న 30 మురికివాడల ప్రజలతో పాటు పార్వతీపురంలో దాదాపు 80 శాతం మంది ప్రజలు మున్సిపల్ కొళాయి నీటిని తాగుతారన్నారు. అటువంటిది రెండు వారాలుగా తాగునీరు అందుకుపోవడంతో ప్రజలు తాగు నీటిపై తంటాలు పడుతున్నారన్నారు. ఆర్థికంగా బలం ఉన్నవారు మినరల్ వాటర్ కొనుక్కుంటు న్నారన్నారు. ఆర్థికంగా బలం లేని వారు మినరల్ వాటర్ కొనుక్కోలేక బావులు, బోరు బావులు నీటిని తాగుతున్నారన్నారు. ఆయా కలుషిత నీరు తాగుతున్న ప్రజలు రోగాలు బారిన పడక ముందే, ఎటువంటి విపత్తు జరగక ముందే చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలకి రోగాలు సోకకముందే స్పందించాలన్నారు. మున్సిపల్ పాలన గాడి తప్పిందని, దానిపై ప్రత్యేక దృష్టి సారించి పురపాలనను గాడిలో పెట్టాలన్నారు. పార్వతీపురం మున్సిపాలిటీలో ఏడాది పొద్దున నీటి ఎద్దడి కనిపిస్తోందన్నారు. వేసవి, వర్ష, శీతాకాలంలో ఇచ్చిన కుళాయిల్లో దాదాపు బురదనీరే ఇస్తున్నారన్నారు. సమయపాలన లేక అరకొరగా నీటి సరఫరా చేస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు నిత్యం పార్వతీపురం కొళాయి నీరు తాగుతున్న ప్రజలు నిత్యం దగ్గు, జలుబు, గొంతు నొప్పి, టైఫాయిడ్, పచ్చ కామెర్లు తదితరు రోగాలతో ప్రజలు బాధపడుతున్నారన్నారు. క్రమం తప్పకుండా కుళాయి బిల్లులు మాత్రం క్రమం తప్పకుండా టెన్షన్ గా వసూలు చేస్తున్నారన్నారు. తాగునీటి సమస్యతో పాటు పార్వతీపురం మున్సిపల్ ప్రజలకు వీధి లైట్లు, పారిశుధ్యం, రోడ్లు, మురుగు కాలువలు, పందులు, కుక్కలు, ఆవులు, దోమలు, ఈగలు, సమస్యలు వేధిస్తున్నాయన్నారు. గ్రేడ్ వన్ మున్సిపాలిటీలో రెండు ఫాగింగ్ మిషన్లు ఉండగా ఒకటి మాత్రమే పనిచేస్తుందన్నారు. దోమల నివారణ



చర్యలు శూన్యం అన్నారు. తక్షణమే పురపాలను పెద్ద దృష్టి పెట్టి, ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి స్పందించిన జాయింట్ కలెక్టర్ తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ 2025లో నందిగామ మున్సిపాలిటీకి స్వచ్ఛ ఎస్ ఎల్ ఎఫ్ ఎస్ ఆంధ్ర మహిళ నందిగామ" అవార్డు

నందిగామ ఎల్లో సింగం
పట్టణానికి మరొక గౌరవనీయమైన గుర్తింపు లభించింది. స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ – 2025లో నందిగామ మున్సిపాలిటీకి "స్వచ్ఛ ఎస్ ఎల్ ఎఫ్ ఎస్ ఆంధ్ర మహిళ నందిగామ" అవార్డు లభించింది. ఈ సందర్భంగా నందిగామ మున్సిపల్ కమిషనర్ మెప్మా సి ఎమ్ ఎమ్ నిర్మల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. "నందిగామ మున్సిపాలిటీ రాష్ట్రస్థాయిలో పరిశుభ్రత, మహిళా శక్తీకరణ రంగాలలో ప్రతిభ కనబరచడం ఎంతో గర్వకారణం. మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మెప్మా బృందం, మరియు స్థానిక మహిళా సంఘాలు సమిష్టిగా కృషి చేసిన ఫలితమే ఈ అవార్డు. ఈ విజయాన్ని మరింత ఉత్సాహంగా కొనసాగించి, నందిగామను రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదాం," అని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్ లోవా రాజ్, మున్సిపల్ మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వి.అన్నవరం గ్రామంలో వెంకయ్యమ్మ ప్రధమ వర్ధంతి

### సంస్మరణ సభకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

వీరులపాడు ఎల్లో సింగం
మండలంలో వి.అన్నవరం గ్రామంలో తెదేపా సీనియర్ నాయకుడు గూడపాటి వసంతరావు సతీమణి స్వర్గీయ గూడపాటి వెంకయ్యమ్మ ప్రధమ వర్ధంతి సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకయ్యమ్మ స్మృతి వనంలో ఆమె చిత్రపటానికి కుటుంబ సభ్యులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె సేవా మనసు, సత్కార్యాల గురించి స్మరించుకున్నారు. సమాజ సేవలో, కుటుంబ పరంగా నిబద్ధతతో జీవించిన వెంకయ్యమ్మ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గూడపాటి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, తెదేపా నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆలూరు కు భారీగా తరలి వెళ్లిన టిడిపి నాయకులు

హొళగుంద ఎల్లో సింగం న్యూస్
హొళగుంద మండలం నుండి ఆలూరు కు టీడీపీ సీనియర్ నాయకుడు ఈడిగ గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఆలూరులో జరిగే సమన్వయ కమిటీ సమావేశానికి విచేస్తున్న టీడీపీ జోనల్ -5 ఇంచార్జ్ బీద రవిచంద్ర యాదవ్, జిల్లా అధ్యక్షుడు తిక్క రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్ బాబు, వాల్మీకి నాయకురాలు కప్పట్రాల బుజమ్మ హాజరువుతుందాడంతో మండలం నుండి భారీగా తరలినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వీరన్న గౌడ, ఈడిగ రాజేంద్ర గౌడ్, కాడసిద్దప్ప,డి. ఎస్ బాషా, దిడ్డి వెంకటేష్, సిబిఎన్ ఆర్మీ ముల్లా మోహిన్ అబ్దుల్ సుభాన్ బుడుగా జంగాల రామాంజి పాల్గొన్నారు.



## నందిగామ మున్సిపాలిటీకి ఉత్తమ స్వచ్ఛ నందిగామ అవార్డు



నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్
పట్టణానికి గర్వకారణంగా రాష్ట్ర స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్లో నందిగామ మున్సిపాలిటీకి ఉత్తమ స్వచ్ఛ మున్సిపాలిటీ అవార్డు లభించింది. ఈ సందర్భంగా నందిగామ మున్సిపల్ కమిషనర్ బుధవారం నాడు మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి గారితో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అవార్డును అందజేశారు. ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. "నందిగామ మున్సిపాలిటీ రాష్ట్రంలో ఉత్తమ మున్సిపాలిటీగా గుర్తింపు పొందడం మన అందరి గర్వకారణం. ప్రజల సహకారం, మున్సిపల్ సిబ్బందికి కష్టంతోపాటు, పట్టణ అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటు వల్లే ఈ అవార్డు సాధ్యమైంది. నందిగామను మరింత పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన మోడల్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు మనం కలసికట్టుగా ముందుకు సాగాలి," అని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎమ్మెల్యే కి ఈ విజయాన్ని సాధించడంలో అందించిన మార్గదర్శకతకు ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానికులు అందరూ ఆనందం వ్యక్తం చేశారు.



విజయనగరం ఎల్లో సింగం
ఈరోజు గౌరవ గోవా రాష్ట్ర గవర్నర్ శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు , శ్రీకాకుళం ఎమ్మెల్యే శ్రీ గొండు శంకర్ , విజయనగరం ఎంపీ శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు తో కలిసి విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు క్రీ.పూ. 2వ శతాబ్దం నుండి క్రీ.శ. 12వ శతాబ్దం వరకు బౌద్ధ కళా వైభవాన్ని ప్రతిబింబిస్తూ విశిష్ట బౌద్ధ కేంద్రంగా నిలిచి, మన సంస్కృతికి, చరిత్రకు ఎంతో గొప్ప కీర్తిని అందిస్తున్న శ్రీకాకుళం జిల్లా, గార మండలం, శాలిహుండం వద్ద వంశధార నది ఒడ్డున ఉన్న బౌద్ధ స్థూపాలు, శిల్పాలు వంటి చారిత్రక అవశేషాలను సందర్శించడం జరిగింది.

# ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ వి. పాటిల్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల విధులను సమర్థవంతంగా,పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసీసీ) అమలు, ఎన్నికల ప్రక్రియ నిర్వహణ వంటి అంశాలపై ఆయన అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి తన బాధ్యతను కట్టుదిట్టంగా, సమన్వయంతో నిర్వర్తించాలని సూచించారు. ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా ఎన్నికల విధులను పకడ్బందీగానిర్వహించాలని ఆదేశించారు. ఎంసీసీ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, వాటి ఉల్లంఘనకు పాల్పడిన వారిపై ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడంతో పాటు సెన్సిటివ్ హైపర్ సెన్సిటివ్ కేంద్రాలను గుర్తించి సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. మండల కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు వంటి ప్రక్రియలపై సంబంధిత సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మండల అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓలు) కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి అభ్యర్థులు తమ నామినేషన్ ఫారాలను ముందుగానే తనిఖీ చేసుకునే సౌకర్యం కల్పించాలని సూచించారు.రిటర్నింగ్ ఆఫీసర్లు స్వీకరించిన నామినేషన్లను అదే రోజు టి-పోల్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, ప్రతి రోజు సాయంత్రం నాటికి రోజువారీ నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. తహసీల్దార్లు (మండల ఎం సి సి నోడల్ అధికారులు) ఎస్ ఎస్ టి , ఎఫ్ ఎస్ టి, బృందాల నివేదికలను సేకరించి జిల్లా నోడల్ అధికారులకు పంపాలని సూచించారు.జెడ్ పి టి సి నామినేషన్ల ప్రక్రియ సంబంధిత ఆర్డీఓ/ సబ్ కలెక్టర్ పర్యవేక్షణలో కొనసాగుతుందని తెలిపారు.తుది అభ్యర్థుల జాబితా ప్రకటించిన తర్వాత బ్యాలెట్ పేపర్ తయారీ ముద్రణను తెలుగు వర్ణమాల క్రమంలో ఖచ్చితత్వంతో నిర్వహించాలన్నారు. పోలింగ్ సామాగ్రిని కేంద్రాల వారీగా వేరు చేసి భద్రంగా ఉంచాలనిఎంపీడీఓలను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ర్యాలీలు, సమావేశాలు, లౌడ్ స్పీకర్ల వినియోగానికి సంబంధించి ఎస్హెచ్ ఓ / సీఐ ల నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలని కలెక్టర్ సూచించారు.నామినేషన్ల స్వీకరణ అక్టోబర్ 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి అక్టోబర్ 11వ తేదీ సాయంత్రం 5.00 గంటల వరకు జరగనుంది. అక్టోబర్ 12న నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 13న అప్పీల్ స్వీకరణ, అక్టోబర్ 14న అప్పీల్ విచారణ జరగనున్నట్లు తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు అక్టోబర్ 15వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఉండగా, అనంతరం తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారని వివరించారు.జిల్లాలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా,చట్టబద్ధంగా,సమన్వయంత ోనిర్వహించాలని అధికారుల ను కలెక్టర్ ఆదేశించారు. నోడల్ అధికారులు అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనాసాగరం టూ హనుమంతుపాలెం సీసీ బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్



నందిగామ, ఎల్లో సింగం

నందిగామ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు వేయబడింది. అనాసాగరం నుంచి హనుమంతుపాలెం వరకు బీటీ (బిటుమినస్) సిసి (సిమెంట్ కాంక్రీట్) రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శంకుస్థాపన (భూమి పూజ) చేశారు. ఈ ప్రాజెక్టు నాబార్డు (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్) నిధులతో రూ.1 కోటి 48 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టబడుతోంది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "నందిగామ పట్టణం అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ రోడ్ల నిర్మాణంతో స్థానికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. అనాసాగరం నుంచి హనుమంతుపాలెం వరకు ఈ ప్రాంతం ఆర్థికంగా, సామాజికంగా మరింత బలపడుతుంది. నాబార్డు సహకారంతో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను మరిన్ని చేపట్టాలని భావిస్తున్నాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి,కూటమి నేతలు, స్థానిక నాయకులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



వీరులపాడు ఎల్లో సింగం రిపోర్టర్

మండలం లో కొణతాలపల్లి గ్రామం నందు బుధవారం నాడు తెదేపా నేత తోట సైదారావు కుమార్తె వివాహ వేడుకకు కూటమినేతలతో కలిసి హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాజీ సైనికులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య భేటీ





నందిగామ ఎల్లో సింగం రిపోర్టర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారిని మాజీ సైనికులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రస్తుతం మాజీ సైనికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ప్రత్యేకంగా విజయవాడలో రెండవ సి.ఎస్.డి క్యాంటీన్ ఏర్పాటు చేయించాలనే అంశాన్ని ప్రస్తావించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని మాజీ సైనికులు కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , మాజీ సైనికుల సంక్షేమం కోసం ప్రభుత్వం స్థాయిలో చర్చించి సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేశ రక్షణ కోసం తమ సేవలను సమర్పించిన మాజీ సైనికుల త్యాగభావం, దేశభక్తిని ప్రశంసించారు. కార్యక్రమంలో మాజీ సైనిక సంఘ జిల్లా అధ్యక్షులు మోటూరి శంకర్ రావు, నియోజకవర్గ అధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, ఎల్ కోటేశ్వరరావు, మాజీ సైనిక సంఘ ప్రతినిధులు, నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పగడాల రామకృష్ణ కుమార్తె వేదా శ్రీ పుట్టి వెంట్రుకల వేడుకలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల



కంచికచర్ల ఎల్లో సింగం

మండలం లో చెవిటికల్లు గ్రామంలో పగడాల రామకృష్ణ కుమార్తె వేదా శ్రీ పుట్టి వెంట్రుకల వేడుకకు కూటమినేతలతో కలిసి హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి చిరంజీవి వేదా శ్రీ నీ అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# జిల్లాలో ధాన్యం సేకరణ పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్



మచిలీపట్నం, ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

జిల్లాలో ఖరీఫ్ సీజన్ 2025-26 సంవత్సరానికి సంబంధించి ధాన్యం సేకరణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పెనమలూరు మండలం పోరంకిలోని మూడవ సచివాలయం నుండి వ్యవసాయ, పౌరసరఫరాలు, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో ధాన్యం సేకరణకు చేపట్టవలసిన పటిష్ట చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరణ సజావుగా చేపట్టే విధంగా ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలన్నారు. వ్యవసాయ, పౌరసరఫరాలు, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ధాన్యం సేకరణ చేపట్టాలన్నారు. సాగు విస్తీర్ణం ఆధారంగా అవసరమైన గోనె సంచుల సిద్ధం, రవాణా వాహనాల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలన్నారు. రైతు సేవా కేంద్రాలు నుంచి మిల్లులకు చేరే ధాన్యంలో తేమ శాతంలోఎలాంటివ్యత్యాసాలు ఉండకూడదని, రెండు చోట్ల ఒకే కంపెనీకి చెందిన తేమశాతం కొలిచే యంత్రాలు ఉండాలని సూచించారు. తేమశాతాన్నినిర్ధారించడంలో సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించే విధంగా చూడాలన్నారు. ఆ గ్రామంలో రోజుకు ఎంత మొత్తంలో ధాన్యం రావచ్చనే విషయంపై గ్రామ వ్యవసాయ సహాయకులు అవగాహన కలిగి ఉండాలని, కోత కోసే విషయాన్ని రైతు సేవా కేంద్రంలో ముందుగా తెలియపరిచే విధంగా రైతులకు గ్రామ సభల ద్వారా అవగాహన పరచాలని, తద్వారా ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో ఏర్పడే గందరగోళాన్ని నిరోధించవచ్చన్నారు. రైతు సేవా కేంద్రం ద్వారానే మిల్లుకు ధాన్యం వెళితే ట్రక్ షీట్ ఉత్పత్తి (జనరేట్) అవుతుందని, లేదంటే మిల్లర్లు ధాన్యం అన్లోడ్ చేసుకోకరైతు ఇబ్బంది పడాల్సి వస్తుందని, ఈ విషయాన్ని రైతుకు అర్థమయ్యే విధంగా వివరించి చెప్పాలన్నారు. మంచు ఆరక ముందే ఉదయం వేళ, అదేవిధంగా రాత్రి సమయాల్లో వరి కోత యంత్రాలతో కోయకుండా చూడడం ద్వారా తేమశాతాన్ని తగ్గించవచ్చని దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. తక్కువసామర్థ్యం కలిగినమిల్లులకు తక్కువ ధాన్యంపంపాలని, అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో ఇతర మిల్లులకు ధాన్యం పంపేందుకుగానూఅవసరమైతేముందస్తుగా మిల్లులను ఆన్లైన్లో అనుసంధానం చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ధాన్యం సేకరణ సజావుగా సాగేందుకు ఈ%-%పంట నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, వ్యవసాయ, పౌరసరఫరాలు, రెవెన్యూ, గ్రామ వ్యవసాయ సహాయకులు

## దుర్గమ్మతల్లి ఆశీస్సులు అందరికి ఉండాలని కోరుకున్న రామిశెట్టి





ముదినేపల్లి ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

దుర్గమ్మతల్లి ఆశీస్సులు అందరికి ఉండాలని కోరుకున్న రామిశెట్టి ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు(ఏం.పీ.పి.) రామిశెట్టి సత్యనారాయణ మండలంలోని.. బంటుమిల్లి రోడ్డు పెయ్యేరు పంచాయతీ..ఏం.అర్.ఓ ఆఫీస్ దగ్గర్లో గల కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ముగించుకున్న సందర్భంగా. ఈ మధ్యాహ్నం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. అనంతరం మహా గొప్ప అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎంపీపీ సత్యనారాయణ.. ప్రారంభించారు ఎంపీపీ మాట్లాడుతూ..అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పదని. అన్న సంతర్పణ చేయడానికి ముందుకు వచ్చిన ప్రముఖులకు, భక్తులకు వారి కుటుంబసభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, చేస్తున్న ప్రతి పనిలో విజయం చేకూరాలని ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్, ముదినేపల్లి మండల పార్టీ అధ్యక్షులు బోయిన రామరాజు,వైస్ ఎంపీపీ రాచురి రాధ, జిల్లా అధికార ప్రతినిధి మొత్రు ఏసుబాబు, సీనియర్ నాయకులు జాస్తి బాబు రాజేంద్రప్రసాద్(చంటి), కలిదిండి మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ బత్తిన కిషోర్, మత్రివాడ సుధాకర్ రెడ్డి,పెయ్యేరు వైస్ సర్పంచ్ దివి సతీష్,రాచురి కుమార్, గణేష్,సాక్షి సాయిబాబు, కూనపరెడ్డి సత్యనారాయణ, రంగశెట్టి నరసింహారావు(కొండ), ముక్కుబుజేశ్వరరావు,కొల్లి నాని, మరియు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఒక్కరోజు ఆర్టీసీ ఆదాయం రూ. 6.44లక్షలు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ఈనెల 7వ తేదీన విజయనగరంలో జరిగిన పైడిమాంబ సిరిమాను ఉత్సవాలకు జిల్లా నుండి వేసిన ప్రత్యేక బస్సుల ద్వారా ఒక్కరోజులో సుమారు రూ. 6.44.285 ఆదాయం వచ్చిందని జిల్లా ప్రజా రవాణాధికారి పి. వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పార్వతీపురం డిపో నుండి 11, పాలకొండ డిపో నుండి 11 మరియు సాలూరు డిపో నుండి 13 కలిపి మొత్తం 35 ప్రత్యేక బస్సులు పార్వతీపురం- విజయనగరం మధ్య ప్రయాణించాయని అన్నారు. అధిక సంఖ్యలో ప్రయాణికులు ఆర్టిసి సేవలను వినియోగించుకున్నారని ఆయన చెప్పారు. అలాగే ప్రయాణికులకు మెరుగైన వివాహాలకు,శుభ కార్యాలకు, తీర్థ యాత్రలకు ఆర్టిసీ సేవలను ఉపయోగించు కోవచ్చునని ఆయన కోరారు.

## జాతీయ తపాల శాఖ వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి



ముదినేపల్లి ఎల్లో సింగం న్యూస్ ప్రతినిది

జాతీయ తపాల శాఖ వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి : పోస్టల్ ఎస్పీ ముత్యాల శ్రీనివాస్ జాతీయ తపాలా వారోత్సవాలు 2025 సందర్భంగా పోస్టల్ శాఖ వారిచే నిర్వహించనున్న ప్రత్యేక ఆధార్ క్యాంపులను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని గుడివాడ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ముత్యాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ 2025 పోస్టల్ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 10, 11 తేదీల్లో ఉదయం 8 గంటల నుండి ఏలూరు జిల్లా ముదినేపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్ ఆవరణలో నిర్వహించే ఆధార్ క్యాంపులో ఉచిత ఆధార్ నమోదుతో పాటు 5 - 7 సంవత్సరాల పిల్లలకు, 15-17 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్స్ తదితర అన్ని రకాల ఆధార్ సేవలు అందించబడతాయని తెలిపారు. అంతేగాక ఈ క్యాంపులో కేంద్ర ప్రభుత్వం వారిచే చిన్నారి ఆడబిడ్డల కోసం ప్రవేశపెట్టబడిన సుకన్య సమృద్ధి యోజన, మగ బిడ్డలకు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ప్రజలకు ఉపయోగపడే ఇతర అన్ని రకాల పోస్టల్ పథకాలకు సంబంధించిన అకౌంట్లు ఓపెన్ చేయబడునని ఈ ప్రత్యేక క్యాంపును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఎస్పి ముత్యాల శ్రీనివాస్ తెలిపారు.

## సూపర్ జి ఎస్ టీ సూపర్ సేవింగ్స్' కార్యక్రమంలో ప్రభుత్వ విప్



నందిగామ, ఎల్లో సింగం

పట్టణంలోని హనుమంతు పాలెం గ్రామంలో బుధవారం నాడు 'సూపర్ జి ఎస్ టీ సూపర్ సేవింగ్స్' కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరై, ప్రజలకు సేవల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రతి రూపాయి ఆదాయాన్ని ప్రజల అవసరాలకు వినియోగించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. జి ఎస్ టీ ద్వారా సమకూరుతున్న ఆదాయాన్ని ప్రజల సంక్షేమానికి మలచడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం," అని పేర్కొన్నారు. గ్రామస్థులతో మమేకమై, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. స్థానిక మహిళా సంఘాలు, యువజన ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు, ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎల్ ఎల్ సి కాలువను పరిశీలించిన టిబిబి చైర్మన్ ఎస్ ఎస్ పాండే

### ఆయకట్టు రైతులకు సకాలంలో నీరందిస్తాం



హొళగుంద ఎల్లో సింగం న్యూస్

రైతులకు సకాలంలో నీరు అందిస్తామని తుంగభద్ర బోర్డు చైర్మన్ ఎస్ఎన్ పాండే, బోర్డు సెక్రటరీ ఓ అర్ కే రెడ్డి, టి. బి. బి. ఈ ఈ నారాయణ్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఎల్ ఎల్ సి కాలువ పై 143 కిలో మిటర్ నుండి 156 కిలోమీటర్ వరకు పరిశీలించినట్లు వారు తెలిపారు. ఇటీవలే జరిగిన కాలువ సిసి లైనింగ్ పనులను, నీటి ప్రవాహం, డి పి లు,అక్విడేట్లను పరిశీలించినట్లు తెలిపారు. వీరితో పాటు ఎస్ డి ఓ లు హుస్సేన్ బాషా, సురేష్ కుమార్ ఎల్ ఎల్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే

-తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని
-పలువురికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 26 లక్షల 29 వేల 766 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం.
-సిఎంఆర్ఎఫ్ చెక్కలను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని .
-కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బాధితులు.

తిరుపతి, అక్టోబర్ 8(ఎల్లో సింగం)
తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, చిన్నగొట్టుగల్లు, యర్రావారిపాలెం మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయనిధి ద్వారా సుమారు 26 లక్షల 29వేల 766 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే .తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే . కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భాధిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని

### తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీలో సూపర్ జీఎస్టీ.సూపర్ సేవింగ్స్ కార్యక్రమం.



తిరుపతి అక్టోబర్ 8 (ఎల్లో సింగం)
ఎమ్మెల్యే పులివర్తి నాని మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికిన పంచాయతీ ఈఓ, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు.ముందుగా తిరుచానూరు పంచాయతీకి 30 తడి చెత్త.పొడి చెత్త కు సంబంధించిన తోపుడు బండ్లను మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం.తడి చెత్త.పొడి చెత్త కు సంబంధించిన తోపుడు బండ్లను ఎమ్మెల్యే పులివర్తి నాని ,జిల్లా పార్టీ అధ్యక్షుడు సి. ఆర్ రాజన్ ఈవోపీఆర్డి చేతుల మీదుగా పంచాయతీకి ఈఓకుఅందజేశారు. పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని జిల్లా పార్టీ అధ్యక్షుడు సి.ఆర్. రాజన్, ఈవో పీఆర్డి సుశీల దేవి.గత నెలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దేశ వ్యాప్తంగా జీఎస్టీ ధరలను తగ్గించిన కేంద్ర ప్రభుత్వం.సూపర్ జీఎస్టీ.సూపర్ సేవింగ్స్ కార్యక్రమం తిరుచానూరు పంచాయతీ ఆఫీస్ నుండి సూర్యనారాయణ స్వామి ఆలయం వద్దకు అవగాహన ర్యాలీ.99 రకాల వస్తువులపై కేంద్ర ప్రభుత్వం రేట్లు తగ్గించడం జరిగింది అని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని జిల్లా పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్ వ్యాపారస్థులకు, ప్రజలకు సూపర్ జీఎస్టీ పై అవగాహన కల్పిస్తూ సాగిన ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సి. ఆర్ రాజన్ గతంలో కంటే ఇప్పుడు నిత్యవసర, ఇతర వస్తువులపై రేట్లు భారీగా తగ్గించిన కేంద్ర ప్రభుత్వం.రేట్లు తగ్గడంతో పేద.మధ్యతరగతి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే పులివర్తి నాని గారు, జిల్లా పార్టీ అధ్యక్షుడు సి.ఆర్ రాజన్ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, బడి సుధ యాదవ్, తిరుపతి రూరల్ మండలం నాయకులు గోపి,తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండలం అధికారులు,వ్యాపారస్తులు, ప్రజలు,కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో బాలికలను పరామర్శించిన ఎమ్మెల్యే

సీతంపేట అక్టోబర్ 8 (ఎల్లో సింగం)
ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎంపవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకుగిరిజన బాలికలను పరామర్శించిన పాలకొండఎమ్మెల్యే "నిమ్మక జయకృష్ణ"మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీకమిషన్ మెంబర్ కద్రకమల్లేశ్వరరావు మరియుపార్వతీపురం మన్యం జిల్లాజనసేన నాయకులు.కురుపాం గిరిజన బాలికలవసతి గృహంలో పచ్చకామెర్లుబారిన పడి జిల్లా ఆసుపత్రిలోచేరిన బాలికలను పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్మెంబర్ కద్రక మల్లేశ్వరరావు మరియుపార్వతీపురం మన్యం జిల్లా జనసేన నాయకులు బుధవారం పరామర్శించారు



పార్వతీపురం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో బాధితులతో మాట్లాడివారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే వైద్యులను అడిగి బాలికల ఆరోగ్యపరిస్థితిని ఆరా తీశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేనిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ మా అధ్యక్షులుడిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాలికల పరిస్థితిస్వయంగా తెలుసుకుంటున్నారు అని చెప్పారు.అలాగే గిరిజన బాలికలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ప్రభుత్వపరంగా అన్నివిధాల సహాయ సహకారాలు అందుతున్నాయని వెల్లడించారు మెరుగైన వైద్యం అందుతుందని బాలికలకు ఎలాంటి ఇబ్బంది లేదని ఆయనపేర్కొన్నారు.

## మరణించిన విద్యార్థినిల కుటుంబాలను పరామర్శ ..



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం కేంద్రంలో ఉన్న గురుకుల పాఠశాలలో చదువుతున్న కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాలకు చెందిన దండుసూర గ్రామానికి చెందిన తోయక కల్పన, కంబగూడ గ్రామానికి చెందిన తోయక అంజలి అనే విద్యార్థినిలు పచ్చకామెర్లతో బాధపడుతు మృతి చెదడం జరిగింది. బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మరియు పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ కద్రక మల్లేశ్వరరావు విద్యార్థినిల స్వగృహాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. మీకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఇరువురు ఎమ్మెల్యేలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కురుపాం ఏఎంసీ వైస్ చైర్మన్ గార గౌరీ శంకర్, కొమరాడ మండల పార్టీ అధ్యక్షులు తెంటు శ్రీకర్,కురుపాం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు సర్పంచ్ పాలక క్రాంతి ,బుక్కురు గౌరీశంకర్, రాయల సంతు,ఉదయ్, కురుపాం,పాలకొండ నియోజకవర్గాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుడి దోమ నివారణకు తూటికాడ కషాయం తయారు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
బొబ్బిలి మండలంలోని జగన్నాథపు రం గ్రామంలో సామూహికంగా తూటికాడ కషాయాన్ని 200 లీటర్లు తయారు చేశారు.తయారు చేయు విధానం ఒక ఎకరాకు 20 లీటర్ల గోమూత్రం 10 కేజీల తూటాకులు ఒక 50 గ్రాములు ముద్ద ఇంగువ తీసుకొని 20 లీటర్ల గోమోత్రం పెట్టిన పాత్రలో మరగబెట్టి అందులో 10 కేజీలు తూటా కులు వేసి ఒక ఐదు పొంగులు వచ్చిన తర్వాత 50 గ్రాములు ఇంగువ వేసి మరగడం ఆపివేయాలి. 24 గంటల తర్వాత వడగట్టి ఒక 15 %శ్రీ% ట్యాంకు కి లీటర్ నుంచి రెండు లీటర్ల వరకు వేసుకున్నచో సుడిదోమ చిటికలో నివారణ జరుగునని ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి ఉరిటి శంకర్రావు రైతులకు తెలియజేశారు.గ్రామ అగ్రికల్చరల్ స్వర్ణ మాట్లాడుతూ ఈ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన రైతులకి ఖర్చు తక్కువ నివారణ



వేగంగా జరుగుతాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ శ్రీను గ ఐస్అర్పి లు రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల కి పంచాయతి కార్యదర్శుల కి శిక్షణా కార్యక్రమం

**-నిబంధనలుకు అనుగుణంగా పని చేయండి:**
**-ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు**
**-ప్రజా సంక్షేమమే ధ్యేయం గా పని చేయాలి**

శృంగవరపుకోట,ఎల్లో సింగం ప్రతినిధి: స్థానిక శృంగవరపుకోట మండల పరిషత్ కార్యాలయం లో సర్పంచ్ ల కి మరియు పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ పంచాయతీ ల కి రెవిన్యూ సమకూర్చే అంశం పై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భం గా రఘు రాజు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ లు స్వయం ప్రతిపత్తి గల సంస్థలు అని, స్వయంగా ఆదాయం సమకూర్చుకోవాలి అని అన్నారు. ఆదాయం లేక సర్పంచ్ లు అప్పుల్లో పడిన సందర్భాలు ఉన్నాయి అని అన్నారు. కార్యదర్శులు నిబంధనలకి అనుగుణంగా పని చేయాలని, ప్రతీ ఒక్కరూ చట్టాల పై అవగాహన తెచ్చుకుని ప్రజల కి మెరుగైన సేవలు అందించాలి అని అన్నారు. మూలబొడ్డవర లో గ్రామ సభ పెట్టమని గ్రామస్తులు దరఖాస్తు ఇస్తే గ్రామ సభ పెట్టకుండా పై అధికారుల కి లేఖ రాయడం ఆశ్చర్యం గా ఉంది అని అన్నారు. గ్రామసభ లు గ్రామస్తుల సమస్యల కోసం అని, లేఖలు రాయడం జాప్యం చేయడం కోసమా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి .గతం లో పెద్దఖండేపల్లి పల్లి కార్యదర్శి గ్రామసభ ఎజెండా ఇచ్చి, గ్రామసభ కి ఏర్పాటు చేసి, ప్రజలందరినీ పిలిచి ఆఖరి నిమిషం లో గైర్హాజరు అవడం సమంజసమా అని ప్రశించారు.ఆశ్చర్యం గా ఈ మధ్య చుసిన గ్రామసభల్లో పోలీసులు హాజరు అయి కేవలం ఎజెండా అంశాలు మాత్రమే చర్చించాలి అని ఆంక్షలు విధించడం చాలా విడ్డూరంగా ఉంది అని




అన్నారు. గ్రామపంచాయతీ లు దేశానికి పట్టు కొమ్మలు అని, గ్రామ పరిపాలన లో కార్యదర్శుల ది కీలక పాత్ర అని , గ్రామపంచాయతీకి చాలా అధికారాలు ఇచ్చారు అని, వాటిని చక్కగా ఉపయోగించి గ్రామపంచాయతీ ల కి ఆదాయం సమకూర్చాలని అన్నారు. రాజకీయ ఒత్తిళ్ళ కి తలొగ్గకుండా నిబందనల కి అనుగుణంగా పని చేయాలి అని అన్నారు.

# న్యాయం జరిగే వరకు పోరాటం

**-ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ హెచ్చరిక**
**-జిందాల్ నిర్వాసితులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన**

శృంగవరపుకోట, బొడ్డవారఎల్లో సింగం ప్రతినిధి: జిందాల్ యాజమాన్యం యాజమాన్యం కంపెనీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకొని ఎటువంటి కంపెనీ కట్టకుండా జీవో నెంబర్ 14 ద్వారా భూమి వేరే అవసరాలకు బదలాయించి దోచుకోవడానికే కుట్ర పన్నిందని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ ఆరోపించారు బుధవారం బొడ్డవరలో నిర్వాసితుల శిబిరం వద్ద మాట్లాడుతూ త్వరలోనిర్వాసితుల శిబిరం వద్ద మాట్లాడుతూ %మీవీజు% ల పేరుతో బదలాయించిన భూమిని10 ఏళ్ల తర్వాత తిరిగి అమ్ముకొనే విధంగా ఏర్పాటు చేస్తున్న విధానానికి వ్యతిరేకంగా 110 రోజులైనా ప్రభుత్వం పట్టించుకోకపోవదానికి వ్యతిరేకంగా చందాలు నిర్వాసితులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన చేపడుతున్నట్టు ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ తెలిపారు, జిందాల్ చేసిన మోసాలను ఢిల్లీ నుంచి గల్లీ వరకు తెలియజేశామని , మండల అధికారుల నుంచి జిల్లా అధికారుల వరకు వినత పత్రాలుఇచ్చాం, మంత్రి నుంచి ఎమ్మెల్యే లందరికీ నిర్వాసితుల గోడు వినిపించామని 110 రోజులైనా పట్టించుకోకపోవడం విచారకరమన్నారు, కంపెనీ కడతామని యాదవ వద్దనున్న డి పట్టా భూములను అన్ని లాక్కొని ఇప్పుడు పారిశ్రామిక రియల్ ఎస్టేట్కు తెగబడ్డం అన్యాయం అన్నారు



ఆనాడు ఉద్యోగాలు షేర్లు నమ్మబలికి నేడు నిర్వాసితులను అనగా తొక్కడం అన్యాయం అన్నారు నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ , నిర్వాసితులందరికీ వారి భూమి వారికి అప్పగించే వరకు నిర్వాసితులు పోరాడుతూనే ఉంటారని అన్నారు, వారికి అండగా పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటామని జగన్ చెప్పారు

# పిడుగు పాటుకు 14 మేకలు మృతి

## రైతు గుండె పగిలేలా రోదన

### 50,000 ఆర్ధిక సాయం ప్రకటించిన ఎమ్మెల్సీ రఘురాజు ,తోటి ఎంపీటీసీలు



శృంగవరపుకోట, ఎల్లో సింగం ప్రతినిధి: స్థానిక శృంగవరపుకోట పుణ్యగిరి లో విషాదం చోటుచేసుకుంది. పుణ్యగిరి ఎంపీటీసీ అయిన దారగిరి చెందిన 14 మేకలు పిడుగుపాటుకు గురై మృతి చెందాయి. ఈ దుర్ఘటనతో రైతు లబోదిబో మంటున్నారు.సమాచారం అందుకున్న MLCఇందుకూరి రఘు రాజు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ పశు సంపదే జీవనాధారం, ఈ ప్రాంతంలో చాలా మంది గిరిజన, హరిజన, వెనుకబడిన వర్గాల వారికి పశు సంపద ప్రధాన ఆదాయ వనరుగా ఉందని, దానిపైనే వారి జీవనం ఆధారపడి ఉందని రఘు రాజు తెలిపారు. మేకలు, గొర్రెలకు సరైన భీమా సౌకర్యం లేకపోవడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సైక్లోన్ హెచ్చరికలు లేకపోతే భీమా వర్తించదని అధికారులు చెప్పగా, వాతావరణాన్ని అంచనా వేయడం కష్టము కాబట్టి ,ప్రతి దుర్ఘటనను పరిశీలించి, నష్టపోయిన రైతులకు తక్షణమే న్యాయం జరిగేలా ప్రణాళిక చేయాలి అని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.జీవనాధారం కోల్పోయి విలసిల్లుతున్న ఎంపీటీసీ దారగిరికి తోటి ఎంపీటీసీ లు మరియు ఎమ్మెల్సీ రఘురాజు వెంటనే స్పందించి 50,000 ఆర్థిక సాయం ప్రకటించారు.కష్టకాలంలో అండగా నిలిచిన రఘురాజు మరియు తోటి ఎంపీటీసీ లను స్థానిక ప్రజలు అభినందించారు. సంఘటనా స్థలానికి స్థానిక సర్పంచ్ సంతోషి , ఎంపీపీ సోమేశ్వర రావు గంగరాజు , రామ కృష్ణ తదితర నాయకులు చేరుకుని పరామర్శించారు.



# పైడితల్లి అమ్మవారిని

## దర్శించుకున్న ఎమ్మెల్యే



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- ఉత్తరాంధ్ర ప్రధాన ఆరాధ్య దేవత అయిన శ్రీ పైడితల్లి అమ్మవారి సినిమానోత్సవం సందర్భంగా బుధవారం భక్తి శ్రద్ధలతో పాల్గొని ఎమ్మెల్యే బేబినాయన అమ్మవారిని దర్శించుకున్నారు.సాంప్రదాయ రీతిలో పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ పైడితల్లి అమ్మవారు ప్రజల ఆరాధ్య దేవతగా ప్రతి కుటుంబంలో భక్తి విశ్వాసాలకి ప్రతీకగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. బొబ్బిలి నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారిని కోరారు.

# బీసీలకు ప్రాధాన్యత తెలుగుదేశం పార్టీతోనే..

## ఆంధ్రప్రదేశ్ నగరాల వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవంలో కూటమి నాయకులు



**విజయవాడ, ఎల్లో సింగం ప్రతినిధి:** సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు ప్రాధాన్యత వచ్చిందని తెలుగుదేశం పార్టీ ఎన్‌టీఆర్ జిల్లా అధ్యక్షుడు, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. ఆంధ్రప్రదేశ్ నగరాల వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని బుధవారం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గౌడ కార్పోరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన నెట్టెం రఘురాం మాట్లాడుతూ, బీసీల మద్దతుతోనే తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అధికారంలోకి వస్తుందనేది చరిత్ర చెబుతున్న సత్యం అని పేర్కొన్నారు. సాంఘికంగా, రాజకీయంగా, రాజ్యాంగపరంగా స్వేచ్ఛ, సమానత్వం బీసీలకు తెలుగుదేశం పార్టీనే కల్పించిందని తెలిపారు. ఆత్మాభిమానం, సాధికారిత కల్పించింది నాడు దివంగత నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. ఎన్‌టీఆర్ ఆశయాలను నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తూచ తప్పకుండా అమలుచేస్తూ బీసీలకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఎక్కడ వెనుకబాటుతనం ఉన్నా వారికి సముచిత గౌరవం కల్పిస్తూ రాజకీయ చైతన్యం ఇవ్వాలనే ధ్యేయం తెలుగుదేశం పార్టీలో మాత్రమే కనిపిస్తుందని పేర్కొన్నారు. పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా ఉన్న నాటి నుండి మరుపిళ్ళ తిరుమలేశ్వరరావు (తిరుమలేష్) తనకు తెలుసన్నారు. పార్టీ పట్ల ఆయనకు ఉన్న క్రమశిక్షణ, అంకిత భావం తనను నేడు ఆంధ్రప్రదేశ్ నగరాల వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఛైర్మన్ స్థాయికి తీసుకెళ్లాయన్నారు. పార్టీ పట్ల నగరాల కులస్తుల అభ్యున్నతి కోసం ఆయన ఎంతో శ్రమించేవారని పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతి కోసం అందరూ అండగా నిలబడాలని సూచించారు. గత ప్రభుత్వంలో విధ్వంసం తప్పించి ఏమీ జరగలేదని వ్యాఖ్యానించారు. విధ్వంసకారులు మళ్ళీ అధికారంలోకి రాకూడదనే ధ్యేయంతోనే తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు కూటమిగా ఏర్పడి ముందుకెళుతున్నాయని తెలిపారు. మరో 15 ఏళ్ళ పాటు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటేనే సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నగరాల వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మరుపిళ్ళ తిరుమలేశ్వరరావుతో పాటు డైరెక్టర్లుగా నియమితులైన వారితో నెట్టెం రఘురామ్ ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీ, తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చిన సందర్భంలో మరుపిళ్ళ తిరుమలేశ్వరరావు తో తాను కలిసి తిరిగానని తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించడంలో ఆయన ఎంతగా కృషి చేశారో దగ్గర నుండి చూశానన్నారు. సమర్థుడికి ఛైర్మన్ బాధ్యతలు అప్పగించడం పట్ల కూటమి ముఖ్య నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సాధికారత కమిటీ ఏర్పాటు చేసి కులాల వారీగా తగిన గుర్తింపు ఇవ్వడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ నగరాల వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణం చేసిన మరుపిళ్ళ తిరుమలేశ్వరరావు (తిరుమలేష్) మాట్లాడుతూ, తనకు ఛైర్మన్ పదవి ఇప్పించడంలో ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు దగ్గర పట్టుబట్టి నగరాల కార్పొరేషన్‌కు ఛైర్మన్ పదవి విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి తీసుకురావడంలో ఎంపీ విజయం సాధించారని తెలిపారు. తన బాధ్యతను సక్రమంగా నిర్వహించడంతో పాటు జాతి అభ్యున్నతికి పాటుపడతానన్నారు. కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమం ముగింపు దశలో విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్లుగా ప్రమాణం చేసిన వారిని ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిది కె.నాగుల్‌మీరా, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు బొమ్మసాని సుబ్బారావు, ఎం.ఎస్.బేగ్, వివిధ కార్పొరేషన్‌ల ఛైర్మన్లు ఎరుబోతు రమణారావు, ఈశ్వర్ ప్రేరేపి, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, జనసేన పార్టీ నాయకుడు సందీప్, మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, నగరాల కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఐటిడిఎ విద్యార్థులు



**సీతంపేట అక్టోబర్ 8(ఎల్లో సింగం)** శ్రీకాకుళంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో బుధవారం జరిగినఎఫ్ క్రీడలు పోటీల్లో అండర్-14, 17 పోటీల్లో బాస్కెట్బాల్, క్రికెట్,వాలీబాల్, ఖోఖో, షటిల్ బ్యాడ్మింటెన్, కబడ్డీ పోటీల్లో స్థానిక ఐటిడిఎవిద్యార్థులు సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. స్థానిక గిరిజన బాలికలఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థుల్లో అండర్ 14 వాలీబాల్ విభాగంలో శ్రీజ,జి. చాందిని ఎంపికయ్యారు. అదే పాఠశాలకు చెందిన బాస్కెట్బాల్అండర్-14 విభాగంలో రామలక్ష్మి, అశ్విని, జ్యోతిశ్రీ, డి. చిత్రలోహిత, ప్రియ,పావని ఎంపికయ్యారు. అండర్-17 బాస్కెట్బాలు పావని, మౌనిక, పల్లవి,సమంత, రమ్యశ్రీ, రాణి, సుభాషిని, శ్రావ్య ఎంపికయ్యారు. ధోనుబాయిఆశ్రమ పాఠశాలకు చెందిన బి. అజయ్ అండర్ క్రికెట్ రాష్ట్రస్థాయికిఎంపికయ్యారు. స్థానిక బాలికల గురుకుల పాఠశాలకు చెందిన సవర సావ్యఅండర్1 4కబడ్డీకి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఐటిడిఎ పిఒ పవర్ స్వప్నిల్ జగన్నాథ్, ఎపిఒ చినబాబు, డిడిఅన్నదొర, ఐటిడిఎ స్పోర్ట్స్ ఇన్చార్జ్ జాకబ్ దయానందం, హెచ్ఎంలు వసంతలక్ష్మి, సుకుమార్, వసతిగృహ అధికారి పాలక అమల అభినందించారు.

## 9,10 న జిల్లాలో ఫుడ్ కమిషన్ చైర్మన్ పర్యటన

### జిల్లా పౌరసరఫరాల అధికారి జి.మురళీనాథ్



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-** ఈనెల 9,10 వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి జి.మురళీనాథ్ తెలిపారు.గురువారం మధ్యాహ్నం 2 గంటలకు చైర్ పర్సన్ జిల్లా కు వస్తారని,ముందుగా క్షేత్రస్థాయిలో పర్యటించి, అనంతరం వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని జిల్లా పౌరసరఫరాల అధికారి జి.మురళీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు..

## ఫుడ్ కమిటీ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు



**సీతంపేట అక్టోబర్ 8(ఎల్లో సింగం)** సీతంపేటమండలంలోనిబుధవారంవివిధపాఠశాలలను, అంగన్వాడీ కేంద్రాలను ఫుడ్ కమిటీ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాపరెడ్డి ఆకస్మిక తనిఖీలు చేశారు.మండలంలోని గొయిది, సీతంపేట-1, మర్రిపాడుఅంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు.అలాగేస్థానికకెజిబివిపాఠశాల,పూతికవలన,సీతంపేటగురుకులబాలికలకళాశాల,పాఠశాలను తనిఖీలు చేశారు. చైర్మన్ తోపాటు సిడిపిఒ సింహాలమ్మ కెజిబివి ప్రిన్సిపాల్ మాధవిసూర్య కుమారి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇతర సమస్యలతో మరణాలు సంభవించాయి

### డిఎంహెచ్ఓ డా. ఎస్.భాస్కరరావు



**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:** నిమ్మక సుమన్, నిమ్మక ప్రశాంత్ ఇతర సమస్యలతో మృతి చెందినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఛాంబరులో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా నివాసి నిమ్మక సుమన్ ( 23 ) సెప్టెంబర్ 14వ తేదీన గుమ్మలక్ష్మీపురం మండలం బాలేసు గ్రామానికి వచ్చారని అన్నారు. తమ కుటుంబసభ్యుల సమాచారం మేరకు ఆయన గత ఒక నెల రోజులుగా నెల్లూరులో స్టోర్ కీపర్ గా పని చేస్తున్నారని, ఆయన సెప్టెంబర్ 30న ఒడిశా రాష్ట్రం లోని దుర్గపాడు జలపాతాలను సందర్శించి, అదే రోజు సాయంత్రం తిరిగి వచ్చారని అన్నారు. అక్టోబర్ 4న జ్వరం, రెండు సార్లు విరేచనాలు, వాంతులు, పొత్తికడుపు నొప్పితో బాధపడుతూ ఉదయం 11.00 గం.లకు కురుపాం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (%జఎజ%) ను సందర్శించారని అన్నారు.అక్కడ పరిశీలించి ఆయనను అక్టోబర్ 5న మధ్యాహ్నం 12.00 గం.ల సమయంలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసి చికిత్స అందించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా ఆసుపత్రిలో చేర్చిన సమయానికి రోగి స్థిరంగా,చురుకుగా ఉన్నారని, దురదృష్టవశాత్తు అక్టోబర్ 6న అర్ధరాత్రి 12.30 గం.ల సమయంలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో ఎన్సెఫలోపతి కారణంగా మరణించారని చెప్పారు. అదేవిధంగా నిమ్మక ప్రశాంత్ ( 31 ) జియ్యమ్మవలస మండలం చినడోడిజ గ్రామంలో అక్టోబర్ 5న తీవ్రమైన కడుపునొప్పితో సామాజిక ఆరోగ్య కేంద్రంకి వెళ్లి పరీక్షలు చేయించుకొని అక్కడినుండి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. అయితే అప్పటికే దీర్ఘకాలిక మద్యపానం సేవించడం వలన మల్టిపుల్ ఆర్గాన్స్ పెయిల్యూర్ జరిగి మయోకార్డియల్ ఇన్ఫారక్షన్ తో అక్టోబర్ 5 తేదీన రాత్రి 9.10 గా. లకు మృతి చెందినట్లు ఆయన వివరించారు. ఈ మరణాలు ఇతర సమస్యల కారణంగా జరిగినవే తప్పా, కామెర్లు వలన కాదని ఆయన తెలిపారు.

# పి-4 కార్యక్రమంతో అభివృద్ధి పనులు

## పోరంకిలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎమ్మెల్యే బోడె ప్రసాద్

**పోరంకి, ఎల్లో సింగం ప్రతినిధి:** పి-4 కార్యక్రమంలో భాగస్వాములై అభివృద్ధి పనులు చేపడుతున్న మార్గదర్శిల కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ పెనమలూరు నియోజకవర్గంలోని పోరంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో నిర్మించిన అదనపు తరగతి గదులు, గ్రంథాలయాన్ని పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. సమాజాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్న పెనమలూరు మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావును వారు సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక స్పృహతో ముందుకు వచ్చి అదనపు తరగతి గదుల నిర్మాణ పూర్తికి ఆర్థిక సహకారం అందించిన దాత అనుమోలు ప్రభాకరరావు కృషి అభినందనీయమని, అందుకు ప్రభుత్వం, విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. దీనితోపాటుగా ఆసుపత్రి నిర్మాణం, 21 పేద కుటుంబాలను దత్తత తీసుకోవడం ద్వారా పి%-%4 కార్యక్రమానికి మార్గదర్శిగా నిలిచారని, ఇతరులు ఆయన్ను ఆదర్శంగా తీసుకుని జిల్లా అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని ఉద్బోధించారు. ఏదైనా భిన్నంగా ఆలోచిస్తేనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయని, జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగిన గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పారిశ్రామికవేత్తలు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ధీరూభాయ్ అంబానీ, సైకిల్ ప్యూర్ అగరబత్తి వ్యవస్థాపకుడు ఎన్ రంగారావు, శ్వేత విప్లవం పితామహుడు డాక్టర్ వర్గీస్ కురియన్ తదితర వ్యక్తులు సాధారణ స్థితి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన క్రమాన్ని సోదాహరణగా వివరించి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్ మాట్లాడుతూ అసంపూర్తిగా నిలిచిపోయిన పాఠశాల తరగతి గదుల నిర్మాణానికి దాదాపుగా రూ.15 లక్షలను వెచ్చించి నిర్మాణాలను పూర్తి చేసి సమాజాభివృద్ధికి కృషి చేస్తున్న పెనమలూరు అనుమోలు ప్రభాకర్ రావు అభినందనీయుడని పేర్కొన్నారు. దీనితోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాఠశాలలో కళావేదిక ఏర్పాటు చేశారని



అభినందించారు. ప్రతి విద్యార్థి లక్ష్యసాధనకు ఏకాగ్రత కలిగి ఉండాలని, చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉన్నత స్థానానికి ఎదగాలని అభిలాషించారు. గాలి, నీరు, భూమి కలుషితం కాకుండా పర్యావరణ పరిరక్షణకు ఇప్పటి నుంచే కృషి చేయాలని విద్యార్థులకు ఆయన ఉద్భవించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మధ్యాహ్న భోజనం సమయంలో విద్యార్థులతో కలిసి భుజించారు. కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, తాడిగడప మున్సిపల్ కమిషనర్ నజీర్, పెనమలూరు మండలం తహసిల్దార్ గోపాల కృష్ణ, ఎంపీడీవో ప్రణవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, మండల విద్యాధికారులు కనకమహాలక్ష్మి, శేషగిరిరావు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ సిబ్బంది ఎటువంటి వైద్యం చేయలేదు

## స్వయంగా వాంగ్మూలం ఇచ్చిన తల్లితండ్రులు

### జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నాగశివజ్యోతి

**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:** కురుపాం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది బురద శిరీషకు ఎటువంటి వైద్యాన్ని అందించలేదని వారి తల్లితండ్రులను విచారించడం మాత్రమే జరిగిందని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నాగశివ జ్యోతి తెలిపారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో పోస్టు చేసిన వార్త పూర్తిగా అవాస్తమని, దీనిపై సెక్యూరిటీ సిబ్బందిని,తల్లితండ్రులను విచారించగా అందులో వాస్తవం లేదని ఆమె ఆ వార్తను ఖండించారు. దీనిపై వీడియో ద్వారా తల్లితండ్రులు వాంగ్మూలం ఇచ్చారని అన్నారు. బురద శిరీషను కురుపాం ప్రభుత్వ ఆసుపత్రికి పంపుతున్నామని, ఆమెకు కడుపు నొప్పి, జ్వరం ఎలా ఉందో చూసి తెలియజేయాలని సర్పంచ్ వచ్చి చెప్పారన్నారు. అందులో భాగంగానే ఆసుపత్రికి సెక్యూరిటీ సిబ్బంది వచ్చిన పిదప శిరీష ఆరోగ్యం విషయమై తల్లితండ్రులను విచారించగా, వైద్యులు ఇంజక్షన్లు చేసి బాగా చూసుకున్నారని, కడుపునొప్పి, జ్వరం తగ్గిందని, ఆహారం బాగానే తీసుకుంటుందని తల్లితండ్రులు తెలిపారన్నారు. జ్వరం ఉందో లేదో చేయి మాత్రమే చూసారని, అంతకుమించి ఏమీ చేయలేదని ఆమె చెప్పారు. అంతేగాని సెక్యూరిటీ సిబ్బంది ఎటువంటి ఇంజక్షన్లు, సెలైన్ బాటిల్స్ పెట్టలేదని, ఈ విషయాన్ని తల్లితండ్రులు వీడియో ద్వారా



వాంగ్మూలం ఇచ్చారని ఆమె వివరించారు.

# గిరిజన విద్యార్థులు మరణాలు చాలా బాధాకరం



**సీతంపేట అక్టోబర్ 8(ఎల్లో సింగం)** మన్యం జిల్లా కురుపాం గిరిజన గురుకులబాలికల రెసిడెన్షియల్ పాఠశాలకు చెందినవిద్యార్థులు మృతి చెందడం చాలా బాధాకరమనిఆదివాసీ జేఏసీ సీతంపేట అధ్యక్షులు బిడ్డికశ్రీనివాసరావు విచారం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గిరిజనపాఠశాలలో ఆరోగ్య వాలంటీర్స్ ఉన్నప్పటికీ గతప్రభుత్వం హయాంలో హెల్త్ వాలంటీర్స్ లనురద్దు చేసి ఆదివాసీ పిల్లల మరణాలకు కారణంఅయ్యారని ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో కూడాసంవత్సరన్నారా కాలం అయినప్పటికీ ఇతవరకుపిల్లలు ఆరోగ్యం పట్ల ఎలాంటి చర్యలుతీసుకోకపోవడం ఆదివాసీ విద్యార్థులు ఆరోగ్యముపట్ల ఎంత బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉందొ అర్థంఅవుతుందిని ఆరోపించారు. వెంటనే అన్ని గిరిజనపాఠశాలకు ఏఎన్ ఎం నియామకంచేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో బిడ్డికఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్సా శిబిరం



**జామి, కలగాడఎల్లో సింగం ప్రతినిధి:** జామి మండలం కలగాడ గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ క్రింద జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్సా శిబిరం మరియు రైతు అవగాహన శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరం లో 70 పశువులకు గర్భ కోశ వ్యాధులకు, 32 పశువులకు సాధారణ వ్యాధుల కు వైద్యం అందించి ఉచితంగా మందులు పంపిణీ చెయ్యడమైనది. కార్యక్రమంలో కలగాడ గ్రామ సర్పంచ్ గ మరియు గ్రామ పెద్దలు,జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ మురళీకృష్ణ , విజయనగరం డివిజన్ ఉప సంచాలకులు డా. దామోదర్ రావు , జిల్లా పశుగణాభివృద్ధి



సంస్థ కార్య నిర్వాహణాధికారి డా. రాధాకృష్ణ, అలమండ మరియు ద్వారపూడి పశు వైద్యులు డా.నరేష్ , డా.భాగ్యరాజ్..అలమండ పశు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారులపై పశువులతో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు



**మచిలీపట్నం, ఎల్లో సింగం ప్రతినిధి:** మచిలీపట్నం రహదారులపై పశువులతో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన గోశాలను సందర్శించి, విధి విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మచిలీపట్నం మున్సిపల్ పరిధిలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న పశు వులను నియంత్రించేందుకు గత ఆగస్టు నెలలో పశువుల శాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 326 పశువులను పశువులశాలలో ఉంచగా, వాటిలో 269 పశువులను యజమానులు రుసుము చెల్లించి తిరిగి తీసుకెళ్లారని వివరించారు. అయితే, 16 పశువులు తీవ్ర అనారోగ్యంతో చనిపోయినట్లు మంత్రి తెలిపారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in